


సూర్య నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం 23 ఆగస్టు 2025

పేజీలు 10


## సంక్షేమ వసతి గృహాల్లో వంద శాతం అడ్మిషన్లు, ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలి

**డైట్ మరమ్మతుల బిల్లులను సకాలంలో అప్లోడ్ చెయ్యండి**

**సాంఘిక సంక్షేమ వసతి గృహాల తనిఖీలను విధిగా చేపట్టాలి**

**చదువుల్లో వసతి గృహాల విద్యార్థులు మెరుగైన పనితీరు కనబరిచేందుకు మూడు గ్రూపులుగా వర్గీకరించాలి**

**సంక్షేమ వసతి గృహాలపై విద్యార్థుల తల్లిదండ్రుల్లో నమ్మకం పెంచాలి**

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రరాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో 100 శాతంఅడ్మిషన్లు, ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. శుక్రవారం ఉదయం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తిరుపతిలోని స్థానిక కచ్చపి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన రీజనల్ కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల్లో 100 శాతం అడ్మిషన్లు, ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలన్నారు. డైట్ వసతి గృహాల మరమ్మతుల బిల్లులను సకాలంలో అప్లోడ్ చేయాలన్నారు. సాంఘికసంక్షేమ వసతి గృహాల తనిఖీలను విధిగా చేపట్టాలని ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్లు జిల్లా సాంఘిక సంక్షేమ సహాయ సంక్షేమ అధికారులను మంత్రి ఆదేశించారు సంక్షేమ హాస్టల్లో చదివే విద్యార్థులు తమ చదువుల్లో మెరుగైన పనితీరు కనబరిచేందుకు మూడు గ్రూపులుగా వర్గీకరించాలన్నారు. విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా చూసుకోవాలని వారి అభ్యున్నతికి శాఖలోని అధికారులు అందరూ దోహదపడాలని మంత్రి సూచించారు. వసతి గృహాల మరమత్తుల నిమిత్తం రూ.143 కోట్లు, నూతనంగా నిర్మించే హాస్టల్ భవనాలకు రూ.100 కోట్లకు పైగా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి దాదాపు రూ.50 కోట్లు విడుదల చేశామన్నారు. విద్యార్థుల విద్య, ఆరోగ్యంపై శ్రద్ధ వహించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే వసతుల మెరుగుపై ప్రత్యేక దృష్టి సారించామని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో అహ్లాదకరంగా ఉంటూ చదువుపై దృష్టి నిలిపేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో నూతనంగా హాస్టల్ భవనాలునిర్మాణాలు చేపడుతున్నామన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి సూచనల మేరకు సాంఘీక సంక్షేమ వసతి

మిగతా 2లో

## బీజేపీ నేత కోలా ఆనంద్‌కు పలువురి అభినందనలు




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బిజెపి నేత శ్రీకాళహస్తి నియోజకవర్గం సమన్వయకర్త, నియోజక వర్గం ఇన్‌చార్జ్ కోలా ఆనంద్‌కు తిరుపతి జిల్లా నుండి అభినందనలు తెలిపారు. కోలా ఆనంద్ కాంగ్రెస్ కార్యకర్త నుండి, కాంగ్రెస్ నేతగా ఎదిగి, శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి, పదిమందికి సహాయం చేసి పదవులు పొందారు. భారతీయ జనతా పార్టీలో అంచలంచెలగా ఎదిగి బిజెపి నేతగా ఎదగడం జరిగింది. అంచలంచలగా ఎదిగి **బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు**గా ఎన్నిక కావడం జరిగింది. బీజేపీ నేతలు, నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు. కోలా ఆనంద్ మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని కోరారు.

## ఘనంగా మార్కెట్ కమిటీ, సింగల్ విండో చైర్మన్‌ల ప్రమాణ స్వీకారం

**ప్రమాణ స్వీకారంలో మంత్రి రాంప్రసాద్**

**పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తాం చల్లా రామచంద్రారెడ్డి**



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఏర్పాటు చేసిన మార్కెట్ కమిటీ సింగల్ విండో చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కూటమి నాయకుల ఆధ్వర్యంలో ముడెప్ప సర్కిల్ నుండి ఏఎంసీ మార్కెట్ యాడ్ వరకు మంత్రి రాంప్రసాద్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ర్యాలీలో పాల్గొన్నారు ఈ ర్యాలీ కోలాటలు, చెక్కభజనలు, డప్పుల వాయిద్యాలు, లంబాడీల నృత్యాలు, బళ్లారి డ్రమ్స్‌ల నడుమ అంగరంగ వైభవంగా మంత్రి ట్రాక్టర్ నడుపుతూ, రైతులతో కూటమి నాయకులతో పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తూ ర్యాలీ నిర్వహించారు. మార్కెట్‌యార్డ్‌లో ఏర్పాటు చేసిన ప్రమాణ స్వీకార మహెూత్సవంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సమీపతి యాదవ్, సింగిల్‌విండో చైర్మన్ పగడాల రమణ, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కూటమి ప్రభుత్వం సముచిత స్థానాన్ని కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి రాంప్రసాద్ మాట్లాడుతూ మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం ఏర్పాటుచేసి ఇప్పటికీ ఎనిమిది రోజులైందని, ఎనిమిది రోజుల్లోనే 80లక్షల మందిమహిళలు ఫ్రీ బస్సుల్లో ప్రయాణం చేశారన్నారు. సంవత్సరానికి ఫ్రీ బస్సు ద్వారా రూ.2వేల కోట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ద్వారా ఆర్టీసికి ఇచ్చి మహిళలకు ఫ్రీ బస్సు సదుపాయం కల్పిస్తున్నారన్నారు. గతంలో పెద్దిరెడ్డి

మిగతా 2లో

## పవన్ కళ్యాణ్‌ను నమ్ముకున్న వారికి పదవులు

**జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్**

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను నమ్ముకున్న వారికి, పార్టీ కోసం శక్తివంచన లేకుండా పనిచేసే వారికి పదవులు కచ్చితంగా లభిస్తాయని జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. పుంగనూరులో జనసేనపార్టీకి చెందిన నామినేటెడ్ పోస్టుల ప్రమాణస్వీకారం కార్యక్రమానికి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ శుక్రవారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

జగన్మోహన్ రెడ్డిని నమ్ముకున్న వారికి జైలు శిక్షలు తప్పట్లేదని విమర్శించారు. రాక్షస ప్రభుత్వాన్ని అంతం చేసి ఎన్డీఏ ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి అనే రెండు రెక్కలతో రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా గా తీసుకెళ్తుందని చెప్పారు. మహిళలకు ప్రాధాన్యమిస్తూ విద్యార్థులు యువతకు అవకాశాలు కల్పిస్తూ గిరిజనులకు రోడ్లు విద్యా ఆరోగ్య భద్రత అందిస్తున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో చిన్న రాయల్, దినేష్, రామదాస్ చౌదరి, సాయి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జానపద విజ్ఞానాన్ని కాపాడుకోవాలి



ఘనంగా ప్రపంచ జానపద విజ్ఞాన దినోత్సవ వేడుకలో ఎస్వీయూ వీసీ, రిజిస్ట్రార్ పిలుపు

వివరాలు 5లో

## బ్రహ్మోత్సవాల్లో భక్తులకు వసతి, ఇతర సౌకర్యాలపై ఈఓ సమీక్ష

## కర్నూలు కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ ఇంటిలో.. మరో 8 చోట్ల ఏకకాలంలో ఏసీబీ సోదాలు

8లో

## ప్రభుత్వ విద్యా కేంద్రాలను ఏపిసి సందర్శన

**కేవీబీ పురం మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో సమగ్రశిక్ష ఎపిసి గౌరీ శంకర్ రావు ఈరోజు కేజీబీవీ కేవీబీ పురం పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయులకు విద్యార్థులకు విలువైన సూచనలు సలహాలు అందించారు. అటు తరువాత మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేయడం జరిగింది. ఇంటర్ విద్యార్థులకు కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. సైన్స్‌ల్యాబ్ మెటీరియల్స్,బ్యూటీ వెల్నెస్ మెటీరియల్స్‌ను ఏపీసీ ద్వారా స్వీకరించడం జరిగినది. నూతన భవన నిర్మాణమును సందర్శించారు. అలాగే ఏపీసి విజిట్లో భాగంగా జిసిడిఓ పుష్ప ఎఫ్ఏఓ మరియు ఏపీఓలు, మండల విద్యాశాఖ అధికారులు. టీ లక్ష్మీపతి, రవికుమార్, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ వి.సుకన్య ఉపాధ్యాయ బృందం, సిఆర్పిలు సూపర్, రవి, ప్రమీల, సేన, పాల్గొనడం జరిగినది. విజిట్ అనంతరం ఏపీసి, పిఎం మోడల్ స్కూల్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, సమగ్ర శిక్ష ఏఈ పాల్గొన్నారు.



## కోటమ్మ గుడిలో అన్నదాన వితరణ

**కోట, మేజర్‌న్యూస్:** శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా కోటలో వెలసిఉన్న కోటమ్మ తల్లి దేవస్థాన ప్రాంగణంలో ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ పసుపులేటి కిషోర్, డా. దివ్యప్రియ దాతృత్వం తో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పసుపులేటి కిషోర్ మాట్లాడుతూ ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా నిర్విరామంగా ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమని, శ్రావణ మాసం చివరి శుక్రవారం పసుపులేటి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 300 పైగా భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేసే అదృష్టం కలిగించినందుకు ఆలయ ధర్మకర్త జగన్మోహన్ రెడ్డి దంపతులకు, కార్య నిర్వాహకులు అల్లం రమణయ్య, వారి బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయ ధర్మకర్త నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి దాత పసుపులేటి కిషోర్ దంపతులను అభినందిస్తూ వారి కుటుంబ సభ్యులకు కోటమ్మ తల్లి అనుగ్రహం ఎల్ల వేళలా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత ఊను గుంటపాలెం ప్యాక్ చైర్మన్ నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, సాయి అక్షయ సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ అల్లం రమణయ్య, భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల పింఛన్లు పునరుద్ధరించాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం పింఛన్ల పరిశీలన పేరుతో దివ్యాంగులను ఇబ్బంది పెడుతోందని వామపక్ష నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం పురపాలక సంఘ కార్యాలయంలో దివ్యాంగుల వివరాలు ఇవ్వాలని అధికారులను కలసి వినతి పత్రం అందించారు. పెన్షన్‌లు రీ వెరిఫికేషన్ పేరుతో గూడూరు పట్టణం లో దాదాపు 176 పెన్షన్లు తొలగించడం జరిగిందన్నారు. దీనిపై తమ ఆందోళన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు సి.పి.ఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్ నాయకులు బి.వి. రమణయ్య, పామంజి మణి, అడపాల ప్రసాద్, ఎస్.డి.రఫీ, ఏం బేటి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




## టిడ్కో గృహ సముదాయంలో మౌలిక వసతులు : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణ పరిధిలోని టిడ్కో గృహ సముదాయంలోని ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు అన్ని చర్యలు తీసుకుంటామని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం ఎంఎల్ఏ పురపాలక సంఘ అధికారులు నాయకులతో కలసి టిడ్కో గృహ సముదాయాలను పరిశీలించారు. అక్కడి ప్రజలు తమ సమస్యలను విన్నవించగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతందన్నారు. ఆయన వెంట కమిషనర్ వెంకటేశ్వర్లు. ఎస్ఐ మనోజ్‌కుమార్, తెలుగుదేశం నాయకులు శీలం కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య, వాంటబేటి శివకుమార్, అబ్దుల్‌రహీమ్, చంద్ర మౌళి మస్తాన్‌నాయుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెన్షన్ అందించే ఆదుకోండి మహాప్రభు

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పెన్షన్ అందించి ఆదుకోండి మహాప్రభుఅంటూ ఓ వృద్ధుడు కన్నీరు మున్నీరు తన ఆవేదన వ్యక్తం చేశాడు. శుక్రవారం ఆయన విలేకరుల ముందు కన్నీటి పర్వతమయ్యాడు. పెనుమూరు మండలం పులికల్లు పంచాయతీ ఎలింగుండ్లపల్లి గ్రామానికి చెందిన నారాయణ శెట్టి కుమారుడు రామ్మూర్తి(56) అనే వృద్ధుడు గత ఐదు సంవత్సరాల క్రితం దీర్ఘకాలి వ్యాధితో( షుగర్ వ్యాధి) తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. ఈ క్రమంలో అతనికి రెండు కాళ్లలో 6 వెళ్ళను తొలగించారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో వికలాంగుని కింద సదరం క్యాంపులో 50% అర్హుడుగా గుర్తించి వికలాంగుల పెన్షన్ అందించారు. అయితే టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి నెలా రూ.ఆరు వేలు పింఛను తీసుకుంటున్నారు. ప్రభుత్వం ఇటీవల చేపట్టిన రీ వెరిఫికేషన్‌లో ఆయనను అనర్హుడిగా గుర్తించి అధికారులు పింఛను తొలగించారు. దీంతో 56 ఏళ్ల వయసులో ఉన్న తనకు ఆధారంగా ఉన్న పింఛను తొలగించడంతో దిక్కుతోచడం లేదని ఆవేదనకు గురయ్యారు. మండల అధికారులు స్పందించి తొలగించిన తన పెన్షన్ను తిరిగి మంజూరు చేయాలని అధికారులకు వినతి పత్ర సమర్పించాడు.



## సంక్షేమ వసతి గృహాల్లో వందశాతం అడ్మిషన్లు, ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలి

(మొదటిపేజీ తరువాయి)

గృహాల్లో మెనూలో నాణ్యమైన బియ్యం అందిస్తున్నామన్నారు. ఇంటర్‌లో, పదవ తరగతిలో గణనీయమైన మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించామన్నారు. మెరుగైన మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సత్కరించుకోవడం వల్ల విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీతత్వం అలవడటంతో పాటు ఉత్తీర్ణత శాతం పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయికి చేర్చడానికి రీజనల్ వర్క్ షాపు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉన్నతమైన భవిష్యత్ అందిస్తామన్న నమ్మకం తల్లితండ్రుల్లో కల్పించడమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు. హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, మంచి భోజనం ఏర్పాటు చేయాలని, వసతి సౌకర్యాలు బాగుండాలని ఆదేశించారు. రీజనల్ కాన్ఫరెన్స్‌లను మొదటగా విజయవాడలో, అటుపై విశాఖపట్నం, నేడు తిరుపతిలో నిర్వహించామన్నారు. సంక్షేమ వసతి గృహాలులోని విద్యార్థులను నవోదయ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షల్లోనూ అలాగే ఎంసెట్ ప్రవేశ పరీక్షలకు కూడా వ్రాసేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు జిల్లా కలెక్టర్లు సంక్షేమ హాస్టల్లపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారన్నారు. సాంఘిక సంక్షేమ శాఖప్రిన్సిపల్ సెక్రటరీ ఎంఎం నాయక్ మాట్లాడు తూ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేలా సంబంధిత శాఖ అధికారులు వారి ఆధీనంలోని హాస్టలను అనునిత్యం పర్యవేక్షించాలన్నారు. తద్వారా వాటి స్థితిగతులు తెలుసుకోవడానికి వీలవుతుందన్నారు. ప్రతి డిప్యూటీ డైరెక్టర్, ఇతర అధికారులు శాఖా పరమైన సమీక్షలకు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. అద్దె భవనాలులో నడుస్తున్న హాస్టల్లకు సంబంధించి ఆ ప్రాంతాల్లో భూములను గుర్తించాలన్నారు. ఎక్కడైనా వసతి గృహాలను




మూసివేసి ఉంటే వాటిని పరిశీలించి అక్కడ 100% ఆక్యుపేషన్ ఉంటే అవసరమైన ప్రతిపాదనలు పంపాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరీక్షల నిర్వహించి సంబంధిత ఫోటోలతో సహా జేఎన్ బి నివాస్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. వసతి గృహాల వారీగా తల్లిదండ్రులు వారి సంరక్షకుల ఫోన్ నెంబర్లను తీసుకోవాలన్నారు. వసతి గృహాల్లో హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తప్పనిసరిగా రాత్రి బస చేయాలన్నారు. డైట్ బిల్లులు సకాలంలో సమర్పించేలా డిప్యూటీ డైరెక్టర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. వారు సహాయ సాంఘిక సంక్షేమ అధికారులతో క్రమంతప్పకుండా మానిటర్ చేయాలన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బి. లావణ్య వేణి మాట్లాడుతూ సంక్షేమవసతి గృహాల బాధ్యతలు చేపడుతున్న వారికి ఓరియంటేషన్ ఇవ్వడం ఈ సదస్సు ఉద్దేశమన్నారు. రాష్ట్రంలో 1051 హాస్టల్లో ఉన్నాయని, అక్కడ విద్యార్థులకు ఉచిత బస, భోజన వసతితో పాటు విద్యను అందిస్తున్నామని, వాటిలో నాణ్యత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సదస్సులో సాంఘిక శాఖ డిప్యూటీ డైరెక్టర్లు, జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ సాధికారత అధికారులు, ఏఎస్ డబ్ల్యూఓలు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ సింగల్ విండో చైర్మన్ ప్రమాణ స్వీకారం

(మొదటిపేజీ తరువాయి)

పుంగనూరు నియోజకవర్గం నుండి నలభై ఐదు వేల ఓట్లు మెజారిటీ తో గెలుపొందిన ,ఈ సారి ఎన్నికల్లో చల్లా బాబు పై కేవలం ఆరు వేల ఓట్ల మెజారిటీ సాధించడం తో ప్రజా అభిప్రాయం వ్యక్తం అవుతున్నదని, ఇక రానున్న 2029 ఎన్నికల్లో చల్లా రామ చంద్రా రెడ్డి ఎమ్మెల్యే కావడం కాయం అని అన్నారు. భద్రాచలం తలపించేలా ఒంటిమిట్ట కొదండ రామస్వామి ఆలయం ను అభివృద్ధి పరచి కడప ప్రజల గుండెల్లో చంద్రబాబు నాయుడు రాముడయ్యారన్నారు. జగన్మోహన్ రెడ్డి పులివెందులలో వైనాట్ కుప్పం అన్నాడు. ఐతే జెడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి అరువేల ఓట్ల మెజారిటీతో గెలుపొంది చంద్రబాబు తన సత్తా చాటారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పసుపులేటి హరి ప్రసాద్, టిడిపి మండల అధ్యక్షులు





మాధవ రెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు సివి రెడ్డి ,పోలీస్ గిరి, శ్రీకాంత్, మైనార్టీ నాయకులు సయ్యద్ సుహేల్ ఇబ్రహీం ,షామీర్, ఇమ్రాన్, మహిళా అధ్యక్షురాలు కవిత, క్లస్టర్ ఇంచార్జ్ గంగాధర్, భీంగనపల్లి రమణ మంగళం సోమశేఖర్, కంగానెల్లూరు రమణ, ఎం సి కొత్తూరు బాలాజీ యాదవ్, మధు, డీసీ పల్లి చెన్నకృష్ణ చదల్లా వెంకట్ రెడ్డి, దిగువూరు అంజియాదవ్, వడ్డెర సంఘం సుబ్రహ్మణ్యం, రాంబాబు హరి జనసేన మండల అధ్యక్షుడు విరుపాక్షి, జిల్లా కార్యదర్శి చిన్నరాయల్ జిల్లా ప్రోగ్రామ్ సెక్రెటరీ చైతన్య రాయల్, పట్టణ అధ్యక్షుడు నరేష్ రాయల్, పాముల హరి, హరి నాయక్, బాలాజీ నాయక్, బొట్టు శీను. బిజెపి నాయకులు మండల అధ్యక్షుడు జగదీష్ రాజ్, పెద్దమరంబాబు, చంద్రశేఖర్ రాజు, టీ.వీ.ఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి మండపాల ఏర్పాటుకు పోలీస్ అనుమతి తప్పనిసరి

### జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** జిల్లాలో వినాయక చవితి మండపాలు ఏర్పాటు చేసుకునేందుకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న వినాయక ఉత్సవ కమిటీలు పోలీసులు యొక్క అనుమతి కొరకు రుసుములరి సింగిల్ విండో విధానం ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 27వ తేదీ వినాయక చవితి పండుగను పురస్కరించుకొని జిల్లాలో పందిళ్లు, మండపాలు ఏర్పాటు చేసే వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించుకుని ఉత్సవాలు నిర్వహించుకోవాలన్నారు. ఏది ఏమైనా ముందస్తుగా పోలీసులు వారి అనుమతి తీసుకోవాలని, ప్రశాంతమైన వాతావరణంలో పండుగ జరుపుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాల ఏర్పాటు చేసే మండపాలకు 5లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వారి వివరాలు సంబంధిత పోలీస్ స్టేషన్లలో తెలపాలన్నారు. వారి గుర్తింపు కార్డులు, జిరాక్స్ కాపీలు పోలీసుల వరకు చూపించి అనుమతి పొందాలన్నారు. అగ్నిమాపక విద్యుత్ శాఖ అధికారుల వద్ద నుండి కూడా తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. విగ్రహాల ఎత్తు బరువు ఉత్సవం నిర్వహించే రోజుల సంఖ్య నిమజ్జనం చేసి తేదీ సమయం నిమజ్జనం మార్గం, విగ్రహ నిమజ్జనానికి ఉపయోగించే వాహన వివరాలను విధిగా తెలియజేయాలని సూచించారు. పండుగ రోజు నుండి నిమజ్జనం జరిగే వరకు పూజలు వేడుకలు శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా ప్రజలందరూ వినాయక చవితి పండుగను జరుపుకోవాలని ఎస్పీ హర్షవర్ధన్ రాజు కోరారు.



## విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి: ఎంపీడీఓ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల్లోని విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన సౌకర్యాలను కల్పి స్తోందని వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం అన్నారు. శుక్రవారం వెదురు కుప్పం మండలం పచ్చికాపలం బాలుర వసతి గృహాన్ని ఎంపీడీఓ తనిఖీ చేశారు.



ఎంపీడీఓ మాట్లాడుతూ హాస్టల్ వార్డెన్లు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలన్నారు. హాస్టల్లో విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలను కల్పించాలన్నారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారాన్ని ఎంపీడీవో రుచి చూశారు. ఎంపీడీవో వెంట డిడిఓ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## అంగన్వాడీ విద్యార్థులకు  బ్యాగులు పంపిణీ

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని కొల్లగుంట పంచాయతీలో ఉన్న అంగన్వాడి



పిల్లలకు, రాష్ట్రీయగ్రామీణ సాక్షరత మిషన్, భారత ప్రభుత్వం న్యూఢిల్లీ ద్వారా చేనేతకార్మిక ముష్టూర్ రామ్మోహన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి షణ్ముగ వర్మ, ఆధ్వర్యంలో అంగన్వాడి పిల్లలకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు ఆకుల వాసు రాష్ట్ర చేనేత కార్మిక యూనియన్ అధ్యక్షులు గౌరవఅధ్యక్షులు చల్లా బాలాజీ జిల్లా అధ్యక్షుల జిల్లా చేనేత కార్మిక యూనియన్ కోశాధికారి సి కేశవులు శెట్టి  మూర్తి నీల శంకర్ కార్వేటినగరం మండల అధ్యక్షులు చల్ల మురగాయ శెట్టి ఉపాధ్యక్షులు రాజశేఖర్ ఎల్లప్ప సంపత్ ఐసిడిఎస్ సిడిపిఓ శోభారాణి , సూపర్వైజర్ రోజారమణి, యూనియన్ లీడర్ మమత, అంగన్వాడీ కార్యకర్త వల్లి, పాల్గొన్నారు.

## పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలో కల లైవ్లీహుడ్ బిజినెస్ ఇంక్యుబేటర్ నందు పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ ఇవ్వనున్నట్లు కోఆర్డినేటర్ ప్రొఫెసర్ జీవనజ్యోతి, కోర్స్ కోఆర్డినేటర్  ప్రొఫెసర్ విజయకుమారి, ప్రొఫెసర్ శైలజలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కు ఇంటర్‌పాస్ అయిన లేదా అంతకంటే ఎక్కువైనా విద్య అర్హత కలిగిన అభ్యర్థులుకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి సెప్టెంబర్ మొదటి వారంలో శిక్షణ పోగ్రామ్ ప్రారంభిస్తామని తెలియజేశారు. ఆసక్తిగల అభ్యర్థులు పూర్తి వివరాలకు 9440506558 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## కోగిలేరులో ప్రత్యేక ఆధార్ క్యాంపు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని కోగిలేరు గ్రామ సచివాలయంలో శుక్రవారం ప్రత్యేక ఆధార్ క్యాంపు ఏర్పాటు చేశారు. కోగిలేరు సమీపంలోని యానాది కాలనీ లో కొంతమందికి ఆధార్ కార్డులు లేక పోవడంతో ఇటీవల స్థానిక ప్రజా ప్రతి నిధులు, నాయకులు ఆధార్ కార్డులు మంజూరు చేయాలని తహశీల్దార్ హను



మంతు, ఎంపీడీఓ శారదాదేవికి వినతు లు సమర్పించారు. దీనిపై స్పందించిన అధికారులు యానాది కాలనీలో పర్యటించి ఆధార్ కార్డులపై ఆరా తీశారు. పిల్లలకు జనన ధృవీకరణ పత్రాలు లేని కారణంగా ఆధార్ కార్డులు ఇప్పటి వరకు మంజూరు కాలేదని గుర్తించి కొందరు జనన ధృవీకరణ పత్రాలను పొంది వుండగా 5మంది పిల్లలకు జనన ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. సచివాలయంలో ప్రత్యేక ఆధార్‌క్యాంపు ఏర్పాటు చేసి ఆధార్ కార్డులు నమోదు చేశారు. ఈ ఆధార్ క్యాంపులో సర్పంచ్ రమేష్‌బాబు, వీఆర్వో శివకుమార్, డిఏలు జ్యోతిస్వరూప్, సాయికార్తీక్  పాల్గొన్నారు.

## పేదవారికి అన్నీ సహాయ సహకారాలు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండల పరిధిలోని తహసీల్దార్ కార్యాలయం పక్కన



ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న కాలనీకి వసతులు లేవు, వర్షాకాలం వచ్చిందంటే ఇళ్లలోకి నీరు చేరుతుంది. కూటమి ప్రభుత్వం రావడంతో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ఆదేశాల మేరకు, పెంచలకోన ఆలయ మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ తానంకి నానాజీ సహకారంతో సి.సి రోడ్ల ఏర్పాటుకు గ్రావెల్, కరెంటు స్తంభాల ఏర్పాటుకు పనులు జరుగుతున్నాయి. ఈ పనులను తానాంకి నానాజీ పరిశీలించి,రెవెన్యూ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులను పిలిపించి త్వరతి గతిన పనులను పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిల్లకూరు ఏఎంసి చైర్మన్ కొండ రామచంద్రారెడ్డి, తాసిల్దార్ శ్రీనివాసులు, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈ శేషాద్రి, తెలుగుదేశం పార్టీ నాయకులు పూడిపర్తి ప్రవీణ్ రెడ్డి, బెల్లంకొండ శివ, ఆర్.ఐ పూర్ణ, వీఆర్వో గిద్దలూరు రమణయ్య ఉన్నారు.

## సెప్టెంబరు 3 నుండి  గోవిందరాజస్వామి పవిత్రోత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి గోవిందరాజస్వామివారి ఆలయంలో సెప్టెంబరు 3 నుండి 5వ తేదీ వరకు జరుగనున్న పవిత్రోత్సవాలకు సెప్టెంబరు 2వ తేదీ సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించనున్నారు. ఉదయం ఆచార్య రుత్విక్‌వరణంలో భాగంగా ఋత్వికులకు విధులు కేటాయించి వస్త్రసమర్పణ చేస్తారు. సాయంత్రం ఆలయ విమాన ప్రాకారం చుట్టూ సేనాధిపతివారిని ఊరేగింపు నిర్వహించి, ఆ తరువాత యాగశాలలో అంకురార్పణ కార్యక్రమాలు చేపట్టనున్నారు. పవిత్రోత్సవాల్లో భాగంగా సెప్టెంబరు 3న ఉదయం పవిత్రప్రతిష్ట, సాయంత్రం యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదినం

### శ్రీకాళహస్తిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగు చలన చిత్ర పరిశ్రమలో మెగాస్టార్‌గా ప్రసిద్ధి చెందిన కొణిదెల శివశంకర వరప్రసాద్ చిరంజీవి జన్మదినం వేడుకలు శుక్రవారం శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా జరిగాయి. జనసేనపార్టీ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కొట్టే సాయి మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి తమ సినీ జీవితంతో పాటు, చిరంజీవి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా రక్తదాన శిబిరాలు, నేత్రాలయాలు, వైద్య సహాయం వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజానికి స్ఫూర్తిగా నిలిచారని, ఈ జన్మదినం సందర్భంగా జనసేన పార్టీ, మెగా ఫ్యాన్స్ అభిమాన సంఘం సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం, ఆయన సేవా దృక్పథానికి ఒక గొప్ప ఉదాహరణగా నిలిచిందని, ఈ కార్యక్రమానికి సహకరించిన శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి, జనసేన పార్టీ కార్యకర్తలు, మెగా ఫ్యాన్స్ అభిమాన సంఘం సభ్యులు, స్థానికులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టేసాయి, శ్రీకాళహస్తి నియో జకవర్గం మెగా ఫ్యాన్స్ అభిమాన సంఘం అధ్యక్షుడు మాధవ మహేష్, ఆసుపత్రి కమిటీసభ్యులు కుమార్, గరిక పాటి రమేష్ బాబు జనసేన పార్టీ నాయకులు విజయ్‌కుమార్, ఈర్ల చిరంజీవి, రాఘవ, మోహన్ పాల్గొన్నారు.

## అర్హత కలిగి ఉన్నా పెన్షన్ రద్దు చేశారు

**కేవీబీ.పురం, మేజర్‌న్యూస్:** కేవిబి.పురం మండలంలోని రాయిపేడు పంచాయతీకి సంబంధించిన వికలాంగుని కథనం మేరకు పూర్తిగా నడవలేని వికలాంగుడను నాకు వస్తున్న పింఛను రద్దు చేశారని కన్నీరు మున్నీర య్యారు.



వివరాలకు వెళ్తే కెవిబి.పురం మండలంలోని రాయిపేడు పంచాయతీ రాయిపేడు దళితవాడకు చెందిన జీన అనే దళితుడైన నాకు 80 శాతం సదరన్ సర్టిఫికెట్  ఉండిందని నాకు రూ.15వేలు వస్తుందని సర్టిఫికెట్‌ను మరలా మార్పుచేసి నాకు వచ్చే పింఛను  రద్దు చేశారు. నాకు పూర్తిస్థాయిలో పింఛన్ కావాలని నాకు ఎవ్వరూ లేరని ఇద్దరు సేవకులు ఉండాలని దిగలేని  పరిస్థితిలో ఉన్నానని ఎంపీడీఓ మాలతికి వికలాంగుడైన జీనా గతంలో ఇస్తున్న పింఛను ఇవ్వాలని వినతి పత్రాన్ని అందించారు. ప్రభుత్వం స్పందించి వస్తున్న పూర్తిస్థాయి పింఛన్ ఇప్పించాలని డాక్టర్ల వద్ద కూడా సదరన్ సర్టిఫికెట్లు పొందానని  ఆయన వినతి పత్రంలో ఎంపీడీవోను కోరారు. రాయిపేడు గ్రామపంచాయతీ సర్పంచ్ పొన్నూరు బాలాజీ, ఎంపీపీవీ సుబ్రహ్మణ్యంలు కూడా అతనికి న్యాయం చేయాలని కోరడం జరిగింది.



## వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని గూడలి గ్రామం దక్షిణం పొలంలోని మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిపారు. సీతారామ ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయులు రామిరెడ్డి వెంకట రామిరెడ్డి, హైమావతమ్మ, లావణ్య, మధు కిరణ్ రెడ్డిల ఆర్థిక సౌజన్యంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుపతి జిల్లా అర్చక సలహా మండలి సభ్యులు దీవి అనంతాచార్యులు వైఖానస ఆగమోక్తంగా సీతారాముల శాంతి కళ్యాణ మహోత్సవాన్ని జరిపించారు. అరసి నరేష్ శర్మ, కోన సాయిబాబు,నాగేంద్ర స్వాములు పూజాదికాలు నిర్వహించారు. లేబూరు సాయి బృందం నాదస్వర కచేరి,పూనమల్లి సునీల్ కుమార్ అన్నమాచార్య కీర్తనలు భక్తులను అలరించాయి. కార్యక్రమంలో మండి వెంకటరామిరెడ్డి శివరామమ్మ, చెన్నూరు కోటేశ్వరి,వీర రాఘవరెడ్డి, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

## స్క్రీన్ అవార్డ్స్-2025 యూట్యూబ్‌తో డిజిటల్‌లో ఒక సాంస్కృతిక మైలురాయి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** భారతదేశంలోని సినిమా కథల యొక్క అత్యంత ప్రసిద్ధ వేడుకలలో ఒకటైన స్క్రీన్ అవార్డ్స్ 2025 యొక్క ధైర్యమైన పునఃరూపకల్పనను యూట్యూబ్‌లో ఆవిష్కరించడానికి ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ గర్వంగా ఉంది. ఇది మరొక అవార్డుల కార్యక్రమం మాత్రమే కాదు. స్క్రీన్ అవార్డ్స్ 2025 సంపాదకీయ విశ్వసనీయత, సాంస్కృతిక వారసత్వం, డిజిటల్ పరిధి యొక్క శక్తివంతమైన సమ్మేళనాన్ని సూచిస్తుంది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ యొక్క జర్నలిజం-ఫస్ట్ ఎథోస్ మద్దతుతో, అవార్డులు సమగ్రత మరియు యోగ్యత ద్వారా నిర్వచించబడతాయి. విజేతలను స్క్రీన్ అకాడమీ ఎంపిక చేస్తుంది. నిజమైన శ్రేష్ఠతను గుర్తించడానికి కట్టుబడి ఉన్న ప్రశంసలు పొందిన చిత్రనిర్మాతలు, కళాకారులు, సాంస్కృతిక స్వరాల స్వతంత్ర, లాభాపేక్షలేని సంస్థ ఇండియన్ ఎక్స్ ప్రెస్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ గోయెంకా ఇలా అన్నారు. "భారతీయ సినిమా కలెక్షన్లకు మించి సృజనాత్మకతను జరుపుకునే వేదికకు అర్హమైనది. మన కథకులు 1.4 బిలియన్ కలలను కలిగి ఉన్నారు – సంప్రదాయంలో పాతుకుపోయి ఉత్తేజకరమైన భవిష్యత్తు వైపు పరుగెత్తుతున్నారు. ఈ అవార్డు ఆ స్ఫూర్తిని గౌరవిస్తుంది. భారతదేశపు అత్యంత ధైర్యమైన, అత్యంత అసలైన స్వరాలను హైలైట్ చేస్తుంది. ఈ డిజిటల్-ఫస్ట్ విధానం ప్రేక్షకులు వినోదాన్ని ఎలా వినియోగిస్తారనే దానిలో ప్రాథమిక మార్పును ప్రతిబింబిస్తుంది, పెరుగుతున్న ఇంటర్నెట్ వ్యాప్తి, కనెక్టెడ్ టీవీలలో (సి టీవీ) వేగవంతమైన వృద్ధి మరియు పెరుగుతున్న మొబైల్ వినియోగంతో సహా భారతదేశ వినోద ప్రకృతి దృశ్యంలో ముఖ్యమైన ధోరణుల ద్వారా ఇది జరుగుతుంది. నిజానికి, సి టీవీ గత ఐదు సంవత్సరాలుగా భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న స్క్రీన్‌గా ఉంది, ఇది ప్రతి స్క్రీన్‌లో మరియు ప్రతి ఫార్మాట్‌లో ప్రీమియం కంటెంట్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి ప్లాట్‌ఫామ్ యొక్క ప్రత్యేక స్థానాన్ని బలోపేతం చేస్తుంది. ఇది సినిమా యొక్క గొప్పతనాన్ని డిజిటల్ కథ చెప్పడం యొక్క సాన్నిహిత్యం,





తక్షణంతో కలిపిస్తుంది – తరాలను, ప్లాట్ ఫారమ్‌లను, కమ్యూనిటీలను వారధి చేస్తుంది.సహకారం గురించి మాట్లాడుతూ, యూట్యూబ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ గుంజన్ సోని ఇలా అన్నారు: "స్క్రీన్ అవార్డులకు డిజిటల్ హోమ్‌గా ఉండటం, దాని తదుపరి అధ్యాయానికి ఒక సాంస్కృతిక చిహ్నాన్ని తీసుకురావడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఈ ప్రకటనకు అదనంగా, స్క్రీన్ అవార్డ్స్ క్యూరేటర్ ప్రియాంక సిన్హా ఝా ఇలా అన్నారు. 1995లో స్థాపించబడిన స్క్రీన్ అవార్డ్స్‌కు మొదటి వారసత్వం ఉంది. భారతదేశంలో మొట్టమొదటి జ్యూరీ ఆధారిత చలనచిత్ర అవార్డు, ఆస్కార్ నిర్వహణ హాజరై హామీ ఇచ్చిన మొదటి అవార్డు ప్రదర్శన మరియు నేటి సూపర్‌స్టార్‌లలో చాలామంది సంపాదించిన మొదటి ప్రశంస. ది స్క్రీన్ అకాడమీ ప్రారంభం మరియు యూట్యూబ్‌తో మా భాగస్వామ్యంతో, మేము భారతదేశానికి మరొక మొదటి గుర్తింపును ఇస్తున్నాము – దేశంలోనే అత్యంత విశ్వసనీయమైన, ప్రతిష్టాత్మకమైన అవార్డులను అందించడంలో మా ఖ్యాతిని పెంపొందించడం, ఇది అద్భుతమైన వినోదంతో అందించబడింది.



## నారావారిపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను పరిశీలించిన టాటా బృందం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** నారావారిపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో "డిజిటల్ నర్వ్ సెంటర్ను" (DiNC)ఏర్పాటు చేయటం కొరకు సౌకర్యం,మౌలిక సదుపాయాల గురించి తెలుసుకొనుటకు శ సరస్వతీ , Ex-IRS, (హెడ్ గ్రూప్ ఇంపాక్ట్)TATA బృందము శుక్రవారం నారావారిపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. వీరితోపాటు డాక్టర్ వి బాలకృష్ణ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, డాక్టర్ ఆనంద మూర్తి డిసిహెచ్ఎస్, డాక్టర్ శ్రీనివాసరావ్ డిపిఎమ్ఓ పాల్గొన్నారు. అనంతరం ఈ బృందము కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ వేంకటేశ్వర్ ని కలిసి డిజిటల్ సర్వేసెంటర్ ఏర్పాటు గురించి చర్చించి అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాల గురించి తెలియజేశారు. ఈ డిజిటల్ సర్వీస్ సెంటర్ ను ఏర్పాటు చేయటం వలన ఆ ప్రాంతంలోని ప్రజలందరికి నిరంతర ఆరోగ్య పర్యవేక్షణ ద్వారా రోగ నిర్ధారణ, వైద్య నిపుణులతో అపాయింట్మెంట్లు, వ్యక్తిగత కౌన్సిలింగ్ ఇతర ఆరోగ్య సేవలను అందించడం ద్వారా మాతృ మరణాలను, శిశు మరణాలను పూర్తిస్థాయిలో నివారించుటకు కృషి చేయడం జరుగుతుందని తెలియజేసినారు.



## వసతి గృహాల్లో శిక్షణ ఇచ్చేలా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థచే ఎం ఓ యు కుదిర్చిన జిల్లా కలెక్టర్

**– హాస్టల్లో మౌలిక వసతుల కల్పనపై విప్లవాత్మక మార్పులు తెచ్చాం : జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలోని సాంఘీక సంక్షేమ హాస్టల్లల్లో మౌలిక వసతుల కల్పనపై విప్లవాత్మక మార్పులు తెచ్చామని జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.శుక్రవారం సాంఘిక సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో స్థానిక తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన రీజినల్ కాన్ఫరెన్స్లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి సమక్షంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ తో MOU ను జిల్లా కలెక్టర్ కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో ఉన్న స్కూల్ పిల్లలకి ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ యొక్క ప్రోగ్రామ్స్అందజేయడం జరుగుతుందని తెలిపారు. మొదటి దశలో 11 వేల మంది పిల్లలకు 250 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఈ శిక్షణలో విద్యారులు ఒత్తిడి నుంచి తట్టుకొని నిలబడే శక్తి సామర్థ్యాలను గూర్చి తెలుపుతారని, ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరపున అందించే శిక్షణ లో పిల్లలకి అవసరమగు స్కిల్స్, కాన్సన్ట్రేషన్ టెక్నిక్స్, మానసికంగా , శారీరకంగా, ఎమోషనల్ గా బలోపేతం అవ్వడానికి అవసరమగు అన్ని అంశాలు ఉంటాయని,



పిల్లలు భవిష్యత్తులో ఎలాంటి ఒడిదుడుకులకు లోను కాకుండా ముందు కు సాగేలా శిక్షణ అందివ్వబడుతుందని తెలిపారు.తిరుపతి జిల్లాలోని హాస్టళ్ల రెసిడెన్షియల్ సంక్షేమ సంస్థల అభివృద్ధి కోసం జిల్లా యంత్రాంగం విస్తృత చర్యలు చేపట్టిందన్నారు. గత ఎనిమిది నెలల్లో డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ (DMF, CSR నిధులు శాఖా పర నిధులను సమన్వయం చేసుకుని రూ.22 కోట్ల విలువ గల పనులు ప్రారంభించామన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థతో MOU కుదుర్చి సుమారు 11,000 మంది విద్యార్థులకు లాభం చేకూరనుందన్నారు. ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులను కుమార్ నాయర్, రోహన్ , ప్రవీణ్ కుమార్ లకు శాలువలు కప్పి వెంకటేశ్వర స్వామి చిత్రపటాలను జిల్లా కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ సెక్రటరీ ఎంఎం నాయక్, డైరెక్టర్ లావణ్య వేణి, అనంతపురం,చిత్తూరు, కర్నూలు, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, వైయస్సార్ కడప ఉమ్మడి జిల్లాలకు సంబంధించిన సాంఘిక శాఖ డిప్యూటీ డైరెక్టర్లు, జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ సాధికారత అధికారులు,ఏఎస్ డబ్ల్యూఓ లు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపి హయాంలో అక్రమ కేసులపై చిత్తూరు కోర్టుకు హాజరైన పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్

**పూతలపట్టు, మేజర్ న్యూస్:** వైసీపీ ప్రభుత్వ పాలనలో అన్యాయంగా, అక్రమ కేసులకు పూతలపట్టు ప్రస్తుత ఎమ్మెల్యే మురళీమోహన్ పైనమోదు కేసులో ఆయన శుక్రవారం చిత్తూరు కోర్టుకు హాజరయ్యారు. పూతలపట్టు నియోజకవర్గం పరిధిలోని తవణంపల్లెలో జరిగిన ఓ ఘటనపై ఎలాంటి సంబంధం లేకపోయినా వైసీపి నేతల ఒత్తిడితో తవణంపల్లి పోలీసులు కుట్రపూర్వకంగా ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలకు దూరమై సుమారు 63 రోజుల పాటు అజ్ఞాతవాసం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఐనా ఆయన మౌనంగా భరించి, కోర్టుకు హాజరవుతూ ప్రజల కోసం తన రాజకీయ ప్రయాణాన్ని ఆపకుండా కొనసాగించారు. నిర్బంధాలు, అక్రమ అరెస్టులు, కుట్రపూర్వక కేసులు ఆయన ప్రజాసేవను



అడ్డుకోలేకపోయాయి. చివరికి ప్రజల అభిమానంతో, ఆశీర్వాదంతో పూతలపట్టు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా మురళీమోహన్ ఘన విజయం సాధించారు. ఎమ్మెల్యేగా ప్రజా సేవ చేస్తూనే ప్రస్తుతం ఆ అక్రమ కేసులకు ఆయన క్రమం తప్పకుండా కోర్టులో హాజరవుతూ చట్టపరమైన పోరాటం చేస్తున్నారు. ఎమ్మెల్యేతో పాటుగా పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.ధరణీ నాయుడు, తవణంపల్లె మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్, తవణంపల్లె మండల మాజీ అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్, నాయకులు పట్నం గోపి తదితరులు ఉన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం : ఆర్డీఓ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా ఆపాలి. లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం, చేసిన వారు, చేయించుకున్న వారు, ప్రోత్సహించిన వారు చట్టప్రకారం శిక్షార్హులు అని చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరం నందు చిత్తూరు డివిజనల్ అధికారి అధ్యక్షతన లింగ వివక్షత నిర్మూలన పై అవగాహన కార్యక్రమము, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం 1994 రూల్స్ 1996 పై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఆర్డీవో మాట్లాడుతూ జిల్లాలో ఆడపిల్లల నిష్పత్తిని మెరుగుపరచడానికి పిసిపిఎన్డిటి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ఇందుకు సంబంధించి అన్ని శాఖల వారు సహాయ సహకారాలను అందించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.లింగ నిర్ధారణ నిషేధ చట్టం, భేటీ బచావో బేటి పడావో, సేవ్ ద గర్ల్ చైల్డ్ మొదలగు కార్యక్రమాలపై వైద్యాధికారులు తోపాటు 'స్వచ్ఛంద సంస్థలు' కూడా అవగాహన కార్యక్రమాలను ఎక్కువగా నిర్వహించాలని కోరారు. లింగ నిర్ధారణ




చేసే ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లను కనిపెట్టేందుకు చేపట్టే డెకాయ్ ఆపరేషన్లు నిర్వహణకు పోలీస్ శాఖ, స్వచ్ఛంద సంస్థల సహాయ సహకారాలు అందించాలన్నారు. డి ఎల్ ఎస్ ఏ జడ్జి భారతి మాట్లాడుతూ... దేశంలో రోజు రోజుకు పెరిగిపోతున్న భ్రూణహత్యలు, పౌష్టికాహార లోపాలు, అనారోగ్యం, అవిద్య, బాల్యవివాహాలు, మానవ అక్రమ రవాణా వంటి బాలికల సమస్యలపై మరింత చిత్తశుద్ధితో పాటుపడాలి. లింగదుర్విచక్షణను రూపుమాపాలి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో బాలికలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలి. విద్యతో పాటు క్రీడలు, కళలు, సాంకేతిక రంగాల్లో రాణించినప్పుడే సమగ్రఅభివృద్ధిసాధ్యమవుతుంది. ఇందుకోసం ప్రభుత్వాలతో పాటు సామాజిక కార్యకర్తలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చొరవతీసుకుంటేనేబంగారుతల్లికి భరోసా దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ అధికారి మూర్తి, ఐసిడిఎస్ మిషన్ కోఆర్డినేటర్ నిర్మల, డిసిపిఓ సుబ్రహ్మణ్యం, డివిజన్ పరిధిలోని సిడిపిఓ, ఐ సి డి ఎస్ పర్వైజర్స్, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ వార్డు సచివాలయాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్స్ సంబంధిత శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలి

**– విజయం విద్యాసంస్థల అధినేత తేజో మూర్తి**



**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ ఉద్యోగం పొందేవారు కాకుండా ఉద్యోగం ఇచ్చే వారిగా ఎదగాలని విజయం విద్యా సంస్థల చైర్మన్ డా. ఏం తేజోమూర్తి అన్నారు. శుక్రవారం, మై భారత్ చిత్తూరు ఆధ్వర్యంలో విజయం బిజినెస్ స్కూల్ ప్రాంగణంలో స్టార్ట్ అప్ ఇండియా మీద ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పెట్టుబడి అవకాశాలను ప్రారంభించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాపార అవకాశాలను ప్రభుత్వం తరపున అందజేసే రాయితీలను గురించి బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ చదువుతున్న విద్యార్థులకు అవగాహన కల్పించారు. మొదటిగా దీప ప్రజ్వలనతో ఈ కార్యక్రమం మొదలైంది. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సి సూరిబాబు విద్యార్థులకు పరిశ్రమలకు సంబంధించి చిత్తూరు జిల్లాలో ఉన్న అవకాశాల గురించి వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ హరీష్ మాట్లాడుతూ బ్యాంకుల రాయితీలు, పూచి కత్తులేని రుణాలు ఏ విధంగా పొందవచ్చునేది వివరించారు. విద్యార్థి విద్యార్థినులకు ఇంక్యువేషన్స్ సెంటర్స్ , ఇన్వెస్టర్స్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ స్థాపనకు సంబంధించిన వివరాలు తెలియజేశారు. వ్యాపారం మొదలుపెట్టే ముందు ఎటువంటి జాగ్రత్తలు మార్గదర్శకాలు పాటించాలో విజయం బిజినెస్ స్కూల్ ప్రిన్సిపల్ డా. కె జయంత్ తెలిపారు. ఈ కార్యశాలలో పాల్గొన్న విద్యార్థులకు మైభారత్ చిత్తూరు తరపున జిల్లా యువజన అధికారి బి ప్రదీప్ కుమార్ ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మై భారత్ ప్రాంతీయ గణాంకాధికారి ఎంసీ బాబు రెడ్డి, మై భారత్ సిబ్బంది రాజకుమారి, నిత్యానందం, కె హరీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## జానపద కళాకారులకు సన్మానం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** అంతరించిపోతున్న కళలను కళాకారులను కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని ఆకాంక్షిస్తూ శుక్రవారం ఎం.బలరామరెడ్డి మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో గంగమ్మ ఆలయంలోని పంబ కళాకారులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్వీయూ టీచర్స్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు ఆచార్య పుట్టా మునిరత్నం రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ జానపద విజ్ఞాన దినోత్సవం సందర్భంగా ఈ పంబ కళాకారులను సన్మానించడం తమ బాధ్యతన్నారు. భారతీయ సంస్కృతికి జానపద విజ్ఞానం పట్టుకొమ్మ అన్నారు. జానపద సాహిత్యం, సంగీతం, నృత్యం నుండి నేటి శిష్ట సాహిత్యం, కళలు ఆవిర్భవించాయన్నారు. ఎ.పి.తెలుగు అకాడమీ ఫౌండర్ డైరెక్టర్ ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ శ్రీ తాతయ్యగుంట గంగమ్మకు వందల సంవత్సరాల నుండి పంబల వాయిస్తూ, గంగమ్మ కథను పాడే పంబల వాద్యగాళ్ళ కుటుంబానికి చెందిన మోహన్, కిరూర్ కుమార్ ను అభినందించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆలయ ఈవో ఏ.జయకుమార్, ఎస్. హరీష్ రెడ్డి, డా. కోడూరు జయప్రకాష్ ఉన్నారు.

## కపిలేశ్వరాలయంలో ఘనంగా లక్ష కుంకుమార్చన

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :**
తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శుక్రవారం శ్రీ కామాక్షి అమ్మవారికి శాస్త్రోక్తంగా లక్ష కుంకుమార్చన నిర్వహించారు.ఇందులో భాగంగా ఆలయంలోని మండపంలో శ్రీ మహాలక్ష్మీ అమ్మవారు, శ్రీ సరస్వతి అమ్మవారు, శ్రీ కామాక్షి అమ్మవార్లను కొలువుదీర్చి కుంకుమార్చన నిర్వహించారు. ముందుగా కలశస్థాపన, గణపతి పూజ, పుణ్యాహవచనం, కలశారాధన చేశారు. ఈ సందర్భంగా కుంకుమతో అమ్మవారికి అర్చన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో సుబ్బా రాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఇతర అధికారులు, ఆర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జానపద విజ్ఞానాన్ని కాపాడుకోవాలి

## - ఘనంగా ప్రపంచ జానపద విజ్ఞాన దినోత్సవ వేడుకలో ఎస్వీయూ వీసీ, రిజిస్ట్రార్ పిలుపు

మరుగున పడుతున్న జానపద విజ్ఞానాన్ని కాపాడుకోవాలని శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ సిహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.భూపతి నాయుడు పిలుపునిచ్చారు. ప్రపంచ జానపద విజ్ఞాన దినోత్సవం సభ శుక్రవారం ఎస్వీయూ లోని శ్రీనివాస ఆడిటోరియంలో స్టూడెంట్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అఫైర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విసి అప్పారావు మాట్లాడుతూ ప్రాచీనమైన ఎన్నో జానపద కళలు అంతరిస్తున్నాయన్నారు. సరైన ఆదరణ లేకపోవడమే జానపద కళలు అంతరించడానికి ప్రధాన కారణమని అభిప్రాయపడ్డారు. జానపద కళల్లో మన సంస్కృతి సాంప్రదాయాలు ఇమిడి ఉన్నాయని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో జానపద కళలను రాబోయే తరానికి అందించాలని సూచించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ భూపతి నాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో కష్టపడే వారు జానపద కళల ద్వారా ఎంతో శారీరకంగా, మానసికంగా ఊరట పొందే వారన్నారు. జానపద కళల్లో ఎన్నో విజ్ఞానదాయక విషయాలు దాగి ఉన్నాయని పేర్కొన్నారు. ఎన్నో జానపద గేయాలు ఇప్పటికీ జనం నోళ్లలో సజీవంగా ఉన్నాయన్నారు. రాయలసీమ ప్రాంతంలోనూ, చిత్తూరు ప్రాంతంలోనూ ఎంతో విలువైన జానపద విజ్ఞానం ఉందన్నారు. ఈ తరం విలువైన జానపద విజ్ఞానాన్ని కాపాడుకోవాలని కోరారు. పద్మావతి మహిళా యూనివర్సిటీ సంగీత నృత్య విభాగ అధ్యాపకురాలు డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ ప్రస్తుతం వెలువడుతున్న సినిమా పాటల్లోనూ జానపద మూలాలు ఉన్నాయన్నారు. జానపద సంగీతం నృత్యం వంటి అంశాలని పరిరక్షించుకో వలసిన బాధ్యత ఈ తరంపై ఉందని గుర్తు చేశారు. ఎస్వీయూ తెలుగు విభాగాధిపతి ప్రొఫెసర్ ఆర్ రాజేశ్వరమ్మ మాట్లాడుతూ.. చెక్కభజన, కోలాటం పాటల్లో మన వారసత్వ సంస్కృతి ఉందన్నారు. జానపద కళల్లో జీవం ఉట్టిపడుతుందన్నారు. స్టూడెంట్ వెల్ఫేర్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.వి.మురళీధర్ మాట్లాడుతూ విద్యార్థులు యువతలో జానపద విజ్ఞానం పట్ల మక్కువ కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలకు అన్ని విధాల సహకారం అందిస్తున్న యూనివర్సిటీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కల్చరల్ అఫైర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్ చౌదరి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగున్న జానపద విజ్ఞానాన్ని వెలికి తీసి ప్రోత్సహించడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఈ వేదిక ద్వారా యూనివర్సిటీ పరిధిలోని అనేక కాలేజీల విద్యార్థులు తమలోని జానపద సంగీత నృత్య ప్రతిభను ప్రదర్శించడానికి అవకాశం కల్పించామన్నారు. ఇటువంటి అవకాశాలను ఉపయోగించుకొని జానపద విజ్ఞానాన్ని రాబోయే తరానికి అందించడానికి కల్చరల్ అఫైర్స్ తన వంతు పాత్ర పోషిస్తుందని తెలిపారు. అనంతరం జానపద కళలను ప్రదర్శించిన విద్యార్థులందరినీ వీసీ అప్పారావు రిజిస్ట్రార్ భూపతి నాయుడు సర్టిఫికెట్లు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







- తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్

### నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన

## టీచరకు సిడిపిఓ నోటీసులు జారీ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలం లోని చింతపూడి గ్రామపంచాయతీ పరిధిలోని యాలకారి కండ్రిగ గ్రామం నందు అంగన్వాడీ టీచరమ్మ ఏకంగా తమ సొంత ఇంటిలో అంగన్వాడీ కేంద్రాన్ని నడుపుతున్నారని నేటి దినపత్రిక సూర్యలో వచ్చిన వార్త కథనానిపై ఐసీడీస్ అధికారులు స్పందించారు. ఐసిడిఎస్ సిడిపిఓ నాయుడుపేట ప్రాజెక్ట్ ఉమా మహేశ్వరీ అంగన్వాడీ టీచర్ కు మెమో నోటీసులు జారీ చేశారు. తమ సొంత ఇంటి నుండి అద్దె భవనంలోకి గాని ఇతర భవనంలోకి కాని అంగన్వాడీ కేంద్రాన్ని మార్చాలని నోటీసులలో పేర్కొన్నారు.



### శ్రీకాళహస్తి నియోజకవర్గం జర్నలిస్టుల అభివృద్ధికి

## పూర్తి సహకారం : ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఆహ్వానం మేరకు ప్రెస్‌క్లబ్‌లో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు సన్మానం చేసి శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ తరఫున మీడియా వారి సమస్యలు గురించి వినతిపత్రం అందించచారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులకు, వారి కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ చేయిస్తామని తెలిపారు. మీడియా మిత్రులతో కలిసి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ భోజనం చేశారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి మీడియా మిత్రులందరూ సహృదయంతో ఒకరికొకరు మిత్రభావంతో మెలగాలని తెలిపారు, శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించి, ప్రెస్ క్లబ్ భవనం నిర్మించుటకు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. మీడియా మిత్రులకు జీతాలు వచ్చే విధంగా అసెంబ్లీలో ప్రస్తావిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రీకాళహస్తి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.




## కుప్పం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్ భూసేకరణ విషయంపై గ్రామసభ

**శాంతిపురం, మేజర్ న్యూస్:** శాంతిపురం మండల పరిధిలోని దండికుప్పం,30 సొన్నేగానిపల్లి, అమ్మవారిపేట, వెంకటేష్ పురం గ్రామాలలో కుప్పం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్ అభివృద్ధి కోసం భూమి సేకరణలో భాగంగా న్యాయమైన భూసేకరణ, నష్ట పరిహారం, పునరావాసం, ఉపాధి కల్పన చట్టం 2013 సెక్షన్ 11 (1) కింద జారీ చేసిన ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేయబడిందని, ఈ విషయం గురించి ప్రజలకు సమాచారం అందించడానికి శుక్రవారం ఆర్డీవో శ్రీనివాసులు రాజు అధ్యక్షతన గ్రామసభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు.దండికుప్పం,30 సొన్నేగానిపల్లి, అమ్మవారిపేట రెవెన్యూ గ్రామాలకు చెందిన రైతుల వారి భూమి వివరాలను సరి చూసుకోవాలని ఏదైనా సర్వే నెంబర్లు, విస్తీర్ణం సంబంధించి వివరాలను తప్పులుంటే రెవిన్యూ అధికారులకు తెలిపి సరి చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, తాసిల్దార్ శివయ్య, ఎస్సై నరేష్, పలువురు రెవెన్యూ సిబ్బంది చక్రపాణి రెడ్డి పెద్దన్న సల్లపరి వీఆర్వో భాను పలువురు పాల్గొన్నారు.



# అపర భగీరథుడు ఏపీ సీఎం చంద్రబాబు

- హంద్రీ-నీవా జిలాలతో కుప్పం సస్యశ్యామలం
- 30న కుప్పంలో కృష్ణా జలాలకు హారతినివ్వనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఎన్నికల హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం
- ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాయలసీమ ప్రాంతంలోని ప్రతి ఆయికట్టుకు నీరందించి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి.., అన్నదాతలను ఆదుకోవడమే లక్ష్యంగా .. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అపర భగీరథుడిలా అహర్నిశలు శ్రమిస్తున్నారని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కొనియాడారు. కుప్పం నియోజకవర్గాన్ని హంద్రీ-నీవా జిలాలతో సస్యశ్యామలం చేయడమే తన సంకల్పంగా భావించి, ముందుకు సాగుతుండడం ఏపీ సీఎం చంద్రబాబు చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. పార్లమెంట్ సమావేశాలకు హాజరై.., దేశరాజధాని ఢిల్లీలో ఉన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ఈ నెల 30న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పంలో కృష్ణా జలాలకు హారతి పట్టనున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు కృషిని.., పాలనా దక్షతను శుక్రవారం ఓ ప్రకటనలో కొనియాడారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చిత్తూరు పార్లమెంటు పరిధిలోని కుప్పం నియోజకవర్గానికి కృష్ణా జలాలు చేరుకోవడం పై హర్షం వ్యక్తం చేశారు. దీనికి కారణమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలియజేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., ఆయన నిత్య శ్రామికుడనీ.., ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గొప్ప పరిపాలనాదక్షుడంటూ ప్రశంసించారు. అంతేకాకుండా ఇటు అధికారులు అటు కూటమి నాయకులు, కార్యకర్తలకు సీఎం స్ఫూర్తిగా నిలవడం అభినందనీయమన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో ఆగిపోయిన హంద్రీ-నీవా ప్రాజెక్టు పనులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరుగులు తీయించిందన్నారు. సీఎం చంద్రబాబు, జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తూ.., నిర్ణీత గడువులోగా హంద్రీ-నీవా ప్రాజెక్టు పనులను పూర్తి చేశారని తెలిపారు. 530 కోట్ల వ్యయంతో 265 కిలోమీటర్ల కాల్వ విస్తరణ, అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేసి, కృష్ణా జలాలు కుప్పానికి చేరుకునేందుకు శ్రమించిన అధికారులను ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అభినందించారు.



## విద్యా చరిత్రలో ఎన్ఈపి మైలురాయి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భారత విద్యా చరిత్రలో ఎన్ఈపి ఒక మైలురాయని, ఇది విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదపడుతుం దని ఏబిఆర్ఎస్ఎం జాతీయ కార్యదర్శి లక్ష్మణ్ జి అన్నారు. శ్రీపద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళా శాలలో అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక మహా సంఘ్ సంయుక్తంగా "నూతన విద్యా విధానం, ఎన్ఈపి 2020 ఐదేళ్ల అంశంపై ప్రత్యేక కార్యక్ర మాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏబిఆర్ఎస్ఎం జాతీయ సంయోజక కార్యదర్శి లక్ష్మణ్ జీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నైపుణ్య పరిరక్షణ, సృజనాత్మకత, పరిశోధనాత్మక దృష్టికోణం పెంపొందించే విధానంగా నిలుస్తున్నదని చెప్పారు. ఉపాధ్యా యులలో ఆత్మవిశ్వాసం, విద్యార్థులలో జ్ఞానం నైపుణ్యం సమన్వయం పెంపొందించడం దీని ప్రధాన లక్ష్యమన్నారు. వికసిత భారత్ సాధనలో ఎన్ఈపి ఒక కీలక అస్త్రం అని ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి విద్యాశాఖ అధికారి వెంకట సునీల్, ఏబిఆర్ఎస్ఎం రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వైవి రామిరెడ్డి, శ్రీపద్మావతి డిగ్రీ, పీజీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలు ప్రిన్సిపాల్స్ డాక్టర్ టి.నారాయణమ్మ, డాక్టర్ భువనేశ్వరి, పద్మావతమ్మ, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




## అంకాల పరమేశ్వరి ఆలయంలో అమావాస్య పూజలు

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో అమావాస్య పూజలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించుకుని భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి జగదీష్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డు ఆజాద్ హుస్సేన్




**శాంతిపురం, మేజర్‌న్యూస్:** స్థానిక మండల పరిధిలోని శ్రీ శ్రీ పరమ హంస యోగానంద విద్యాలయ ప్రిన్సిపాల్ హెచ్ బి ఆజాద్ హుస్సేన్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డుకు ఎన్నికవ్వడం జరిగింది .ఈ అవార్డును డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ మనవడు అయిన డాక్టర్ సుబ్రహ్మణ్య శర్మ చేతుల మీదుగా గ్రహించారు. 21వ శతాబ్దంలో విద్యావ్యవస్థలో అభ్యాసకులను శక్తివంతం చేయడంలో మరియు దేశంలో విద్యా పరిశ్రమల్లో విద్యా అభివృద్ధి, అవసరాలను , సలహాలు కోసం కృషిచేసిన వాళ్లకు ప్రతి సంవత్సరం నిర్వహించే ప్రతిష్టాత్మక అవార్డుకు శ్రీ శ్రీ పరమహంస యోగానంద విద్యాలయ ప్రిన్సిపల్ ఆజాద్ హుస్సేన్ ఎన్ని కావడం జరిగింది.దీనిని శుక్రవారం హైదరాబాదు లోని నియో కన్వెన్షన్ హాల్ లో కార్యక్రమంలో ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న హెచ్ బి ఆజాద్ హుస్సేన్ మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉందని విద్యావ్యవస్థ కోసం నిరంతరం కృషి చేసి శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలియజేశాడు.

## జీవన ఎరువుల వాడకంపై అవగాహన



**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** వివిధ పంటలకు యూరియా, జీవన ఎరువుల వాడకంపై మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో శుక్రవారం రైతులకు పెద్దపంజాణి మండల వ్యవసాయ అధికారి హేమలత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి హేమలత మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకాన్ని రైతులు అలవాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. అపరి మితంగా యూరియా వాడకం వల్ల క్షార , బీడు భూములుగా మారే అవకాశం ఉందన్నారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా, నానో డీఏపీ, జీవన ఎరువులను ఉపయో గించుట వలన భూసారాన్ని పెంచుకోవచ్చని రైతులకు తెలియజేశారు. చిత్తూరు జిల్లా వనరుల కేంద్ర అధికారి లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ వివిధ పంటలలో జీవ సంబంధిత కీటక నాశనలు, జీవ సంబంధిత తెగుళ్ళ నివారణ మందులను, వాటి వాడకాన్ని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రెడ్డమ్మ, విలేజ్ అసిస్టెంట్ రమణ, రైతులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలి



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** మంగళం పి హెచ్ సి పరిధిలోని సీజనల్ వ్యాధులు రాకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తిరుపతి రూరల్ మండ లం ఎంపీడీవో రామచంద్ర అన్నారు. శుక్రవారం మంగళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షు లు చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ సిబ్బంది ఆశ వర్కర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా ఆరోగ్య సమస్యలను గుర్తించాలన్నారు. అలాగే ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలన్నారు. ఆసుపత్రి పరిధిలో మందులు వాటి వివరాలు అలాగే సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జయంతి, ఎంపీహెచ్వో మురళి, వైస్ ఎంపీపీ మాధవరెడ్డి, ఎంపీటీసీ లక్ష్మయ్య ,ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## కీలపూడి శ్రీ జలకంటేశ్వర స్వామి సేవలో జడ్పీటీసీ కోనేటి సుమన్



**సత్యవేడు మేజర్‌న్యూస్:** పిచ్చాటూరు మండలం కీలపూడి శ్రీ జలకంటేశ్వర స్వామి వారిని నారాయణవనం జడ్పీటీసీ కోనేటి సుమన్ కుమార్ శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. అనంతరం కీలపూడి శ్రీ జలకంటేశ్వర స్వామి ఆలయానికి సుమన్ చేరుకొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకురాలు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాగలాపురం మండల నాయకులు ఎస్.ఎం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

**వరదయ్యపాలెం మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రతి గ్రామంలో వినాయక విగ్రహాల ఏర్పాటుకు విగ్రహాలు ఏర్పాటు చేసే గ్రామస్తులు వినాయక కమిటీలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పోలీసుల అనుమతులు తీసుకోవాలి. వరదయ్యపాలెం ఎస్సై మల్లికార్జున నాయుడు స్పష్టం చేశారు.విలేకరుల సమావేశంలో ఆయన వినాయక విగ్రహాల ఏర్పాటుపై పలు సూచనలను ఇచ్చారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే ఆయా కమిటీలు గ్రామస్తులు తప్పనిసరిగా పోలీ సుల అనుమతి తీసుకోవడం వల్ల ప్రతి విగ్రహం ఏర్పాటుకు పోలీసులునంబర్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. వినాయక విగ్రహాల ఏర్పాటు సమయంలో అవసరమైన భద్రతా ఏర్పాట్లను కూడా ఏర్పాటు చేసుకోవాలని ఆయా కమిటీలకు ఆయన సూచించారు. విగ్రహాల ఏర్పాటు సమయంలో విద్యుత్ వైర్లకు దగ్గరగా లేకుండా విశాలమైన ప్రదేశాలలో విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన చెప్పారు. వినాయక చవితి సంబరాలలో ఎలాంటి పరిస్థితుల్లోనూ డీజేకి అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. డీజే లను అనుమతి లేకుండా ఏర్పాటు చేసుకున్న ఇతర డాన్స్ కార్యక్రమాలు ఏర్పాటు చేసిన ఆయా కమిటీలపై తప్పనిసరిగా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన వివరించారు. దీంతోపాటు ఊరేగింపు తేదీ,సమయం కచ్చితంగా పోలీసులకు తెలియపరచడం వల్ల అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.వినాయక విగ్రహాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు పోలీసుల పర్యవేక్షణలోని ప్రతీ కార్యక్రమం నిర్వహించడం వల్ల శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగదని ఇందుకు ప్రతి పౌరుడు ప్రతి కమిటీ సహకరించాలని ఎస్సై తెలిపారు.



# ఎస్వీయూలో గాడి తప్పిన పాలన

**- పరిపాలన చేతకాకపోతే తప్పుకోండి**

**- రిజిస్ట్రార్ ను నిలదీసిన ఎస్ఎఫ్ఐ, విద్యార్థి సంఘాల నేతలు**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూలో పాలన గాడితప్పుతోందని, అధికారులు విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదని, పాలన చేతకాకపోతే తక్షణం తప్పుకోవాలని ఎస్ఎఫ్ఐ, విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరుకు శుక్రవారం వర్సిటీ పరిపాలనా భవాన్ని ముట్టడించారు. అనంతరం రిజిస్ట్రార్ భూపతి నాయుడును సమస్యలపై నిలదీశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ ఎస్వీయూలో పాలన అస్థవ్యస్థంగా తయారైందని డిగ్రీ, పీజీ పరీక్షాలను జరిగి నెలలుగడుస్తున్నా ఫలితాల విడుదల చేయకపోవడం దారుణమన్నారు. యూజీసీ నిబంధనల ప్రకారం 45 రోజులల్లో ఫలితాలు విడుదల చేయాల్సి ఉందన్నారు. పరీక్షల విభాగంలో అవినీతి రాజ్యమేలుతోందని పేద విద్యార్థుల నుంచి వేలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎగ్జామినేషన్ విభాగాన్ని ప్రకాలణ చేస్తామంటూ ప్రగల్భాలు పలికిని అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. వర్సిటీలోని వసతి గృహాలలో కనీసం నీటి వసతి తేదని పలు మార్లు అధికారులను మొరపెట్టుకున్నా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. మహిళా, పురుషుల వసతి గృహాలలో నాసిరకం వంటకాలతో విద్యార్థులు భోజనం చేయలేని పరిస్థితిలో ఉన్నారని ఆవేధన వ్యక్తం చేశారు. రుసా నిధులు ఆరు నెలలుగా విడుదల కాకపోవడంతో పరిశోధక విద్యార్థులు నరకయాతన పడుతున్నారని మండిపడ్డారు. వర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టుల తక్షణం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షకార్యదర్శులు అక్బర్, రవి, వర్సిటీల కోర్డినేటర్ అశోక్, వర్సిటీ సెక్రటరీ వినోద్, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



## వయ్యారిభామపై అవగాహన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో సాగు చేస్తున్న ప్రధాన కలుపు మొక్క వయ్యారిభామ నివారణపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డాక్టర్ ఎం వి రమణ హాజరై ప్రసంగించారు. వ్యవసాయ విద్యార్థులు వయ్యారిభామ కలుపు మొక్కపై అవగాహన పెంచుకొని వారి సమీప ప్రాంతాలతో పాటు వారి వారి గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించి, ఈ కలుపు మొక్క సామూహిక నివారణకు తోడ్పడాలని సూచించారు. అనంతరం ఎన్జీరంగా వర్సిటీ సేద్య విజ్ఞాన విభాగం యూనివర్సిటీ హెడ్ డాక్టర్ పి మునిరత్నం ఈ వయ్యారి భామ కలుపు మొక్క పంటలు దిగుబడిని తగ్గించడమే కాకుండా పశువులు మేతగా తిన్నప్పుడు వాటి పాల ఉత్పత్తి నాణ్యత తగ్గిపోవడం పశువుల్లో వివిధ రకాల వ్యాధులకు కారణం, మనుషులకు వివిధ రకాల శ్వాస కోసం అలర్జీ సమస్యలు తలెత్తుతాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ అవగాహనతో ఈ కలుపుని సమూలంగా నిర్మూలించుకోవాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో కళాశాల చేతి విజ్ఞాన విభాగపు అధిపతి డాక్టర్ వి చంద్రిక, ప్రొఫెసర్లు డాక్టర్ డి సుబ్రహ్మణ్యం, డాక్టర్ ఏవి నాగవాణి, డాక్టర్ రెడ్డి రాము, డాక్టర్ జి మోహన్ నాయుడు, పీజీ, పీహెచ్డీ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు మందు పిచికారి



**కుప్పం, మేజర్‌న్యూస్:** ఇటీవల కురిసిన వర్షాలకు కుప్పం పట్ట ణంలో దోమల వ్యాప్తి అధిక మైంది.దీని నిరోధానికి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసురావు ముం దస్తుగా వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు.మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులోనూ..ప్రతి వీధి కాలువలలో దోమల మందు పిచికారి చేసి జాగ్రత్తలు తీసుకున్నారు.వర్షాలతో రోగాలు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లడం, దోమల మందు పిచికారి చేయడం, నాఫ్తలిన్ గుళ్లను కాలువలలో వేయడం వంటి చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పంలో జనం అన్ని విధాల సురక్షితంగా ఉండాలని జాగ్రత్తలు వహిస్తున్నట్లు చెప్పారు.ప్రజలు దోమకాటుకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలో భాగంగా దోమల నివారణ మందును పిచికారి చేయించినట్లు చెప్పారు. ప్రజలు ఇంటి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలన్నారు. పారిశుద్ధ్యం లోపిస్తే సమాచారం అందించాలన్నారు.కొంతకాలంగా వర్షాలు కురిసి కాలవలలో దోమల వ్యాప్తి ఎక్కువైందని ప్రజలు దోమల కాటు బారిన పడకుండా ముందస్తుగానే కాలువలను దోమల నివారణ మందులు చేపట్టినట్లు చెప్పారు. అంతేకాకుండా మున్సిపల్ పరిధిలో ఎక్కడైనా కాలువలలో చెత్త పేరుకు పోయినా, నీటి సరఫరా సక్రమంగా లేకపోయినా, విద్యుత్ దీపాలు వెలగకపోయినా తమ దృష్టికి తెస్తే తక్షణం చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.



## ఆగ్నేయ వినాయక స్వామి మూల స్థానంను పట్టించుకుని అభివృద్ధి చేయండి : మాజీ ఎమ్మెల్యే బియ్యపు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి వాయు లింగేశ్వర దివ్య క్షేత్రంలో నవ సంధి వినాయకలో ఒకటి అయినా ఆగ్నేయ గణపతి పున్న నిర్మాణం కోసం దేవస్థానం అధికారులు, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా ఉన్న ఆలయాన్ని తొలగించి పునర్నిర్మాణం జరగకుండా మురికి కూపముగా తయారు చేశారు అని శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలో నడిబొడ్డులో ఆలయం పున నిర్మాణ పనులు చూడాల్సిన బాధ్యత అధికారులు మురికి గుంటక తయారు చేసి ఎంతమంది జనాలు వచ్చి పోతుంటే కూడా అధికారుల యొక్క నిర్లక్ష్యం పరాకాష్టంకు చేరింది శ్రీకాళహస్తిలో వెంటనే మురికి కాలువ నీటిని డైవర్ట్ చేసి పునర్నిర్మాణ పనులు చేయాల్సిందిగా తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణ ప్రజలకి కూడా మంచిది కాదు ఆగ్నేయంలో గణపతిని తొలగించి వెంటనే పునర్నిర్మాణ పనులు చేయాల్సిందిగా ఆలోచన ఉండాలి కదా. పున నిర్మించకుండా బాలాలయం చేసి కూడా ఈ విధంగా పనులు ఆపడం ఏంది తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించి ఆలయ పునర్నిర్మాణ పనులు వేగవంతం చేస్తామని పత్రిక ప్రకటనలో ద్వారా తెలియజేశారు. మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్గా ఉన్నప్పుడు నవసంధి వినాయక స్వామి ఆలయాలు అన్నిటిని జీర్ణోద్ధరణ చేయడం జరిగింది అయితే ఆగ్నేయ గణపతి శిథిలావస్థకు చేరుకోవడంతో వెంటనే ఆలయాన్ని తొలగించి పునర్నిర్మాణం పనులను చేయాల్సిందిగా ట్రస్ట్ బోర్డ్ తీర్మానం జరిపి ఎస్టిమేషన్ కూడా జరిపి టెండర్ కూడా పిలవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమున్న రాయల్, బుల్లెట్ జయ శ్యామ్, మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కంట ఉదయ్ కుమార్, నియోజవర్గ యువత అధ్యక్షులు సుర సురేష్, నియోజవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫరీద్ జీవీకే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేపు జిల్లా స్థాయి యోగా ఎంపిక, పోటీలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఈనెల 24న ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థాయి యోగ టోర్నమెంట్ ఎంపిక, పోటీలు చెన్నారెడ్డి కాలనీ లిటిల్ స్టార్ స్కూల్లో నందు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి కే వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక పోటీలను 8-10, 10-12, 12-14, 14-16, 16-18, 18-21, 21-25, 25-30, 30-35, 35-45, 45 సంవత్సరాలు పైబడిన బాల బాలికల విభాగంలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఎంపికైన క్రీడాకారులు సెప్టెంబర్ 6, 7 వెస్ట్ గోదావరి జిల్లా వేదికగా జరగబోయే 50వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సీనియర్ బాలబాలికల విభాగంలో చిత్తూరు జిల్లా తరపున పోటీ చేస్తారన్నారు. ఎంపిక పోటీలకు హాజరయ్యే క్రీడాకారులు 200 రూపాయల ప్రవేశ రుసుముతో నేరుగా హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 9347464074, 8897626392 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

# సర్వే అధికారులపై చర్యలు తీసుకోవాలి

– రైతు నాగభూషణం నాయుడు



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరు ఆర్డీవో కార్యాలయం సర్వే అధికారుల పై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఐరాల మండలం పందికొట్కూరు గ్రామానికి చెందిన నాగభూషణం నాయుడు శుక్రవారం ఆర్టీవో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు నాగభూషణం నాయుడు మీడియాతో మాట్లాడుతూ తన భూ సమస్యకు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించిన ఆర్డీవో కార్యాలయ సర్వే అధికారులు చర్యలు తీసుకోలేదని, గ్రౌండ్ రిపోర్టు ఇవ్వమని సర్వే అధికారులకు కలెక్టర్ ఆదేశించినప్పటికీ తప్పుడు రిపోర్టులు అందజేస్తున్నరని, సర్వే అధికారుల పనితీరును నిరసిస్తూ చిత్తూరు ఆర్డీవో కార్యాలయం ఎదుట వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.

# ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్‌నకు దరఖాస్తు స్వీకరణ

– విభిన్న ప్రభావంతులు, హిజ్రా, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, సహాయ సంచాలకులు బి.వినోద్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** జిల్లా లోని 2025–26 విద్యా సంవత్సరానికి 9, 10వ తరగతి చదువుతున్న విభిన్న ప్రతిభావంతులు, నేషనల్ స్కాలర్ షిప్ పోర్టల్ లో ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ నకు దరఖాస్తు చేసుకోవాలని విభిన్న ప్రభావంతులు,హిజ్రా అండ్ వయోవృద్ధుల సంక్షేమ శాఖ, సహాయ సంచాలకులు బి.వినోద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు స్కాలర్షిప్‌లో ఆగస్టు 31 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, పి.జి. చదువుచున్న దివ్యాంగులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్, టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ స్కాలర్ షిప్ నకు ఆన్ లైన్ లో ఆగస్టు 31 లోగా అదే వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

# కస్టమర్లు బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలి




**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** కస్టమర్లు బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలని అసిస్టెంట్ మేనేజర్ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. కస్టమర్స్ డే సందర్భంగా శుక్రవారం పచ్చికాపలం ఇండియన్ బ్యాంక్‌లో కస్టమర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ మేనేజర్ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇండియన్ బ్యాంక్ స్థాపించి 119 సంవత్సరాలు అయిందని గుర్తు చేశారు. కస్టమర్లకు బ్యాంకు సంబంధించి లావాదేవీలు, సలహాలు, సూచనలను ఇచ్చారు. సైబర్ క్రైమ్ పట్ల కస్టమర్లు జాగ్రత్తలు పాటించాలని వారికి సూచించారు. కార్యక్రమంలో లోన్ అధికారి శ్రావణి, సిఎస్ఎలు పల్లవి, నీలకంఠం, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంస్కృత భాష మేధస్సుకు ఆధారం సెవెన్ హిల్స్

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** సంస్కృత భాష మానవ మేధస్సుకు ఆధారమని సెవెన్ హిల్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబు అన్నారు శుక్రవారం వెంకటరమపురం సమీపంలోని సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసి ప్రాంగణంలో కేంద్ర సంస్కృత విశ్వవిద్యాలయం న్యూఢిల్లీ వారి భాగస్వామ్యంతో సాంస్కృత భాష ఓరెంటేషన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృత భాష ప్రాముఖ్యతను వివరించారు ఏ సంస్కృత భాష అన్ని భారతీయ భాషలకు మూలాధారమన్నారు సంస్కృతం భాష ధ్రువ పత్ర కోర్సును విద్యార్థుల నైతిక విలువలను సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల వైద్య నిపుణులు డాక్టర్ అల్లాడి మోహన్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పురవీధుల్లో ఊరేగిన గంగ పెట్టె



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బోడి బాపనగుంట సమీపంలో వెలసిన కానగల అమ్మ ఆలయంలో తిరునాళ్లు పురస్కరించుకొని. ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు మధ్యాహ్నం హరికథా కాలక్షేపని నిర్వహించారు. సాయంత్రం తూర్పు వీధి భజన మందిర్ నుంచి గంగ పెట్టెను పురవీధుల్లో ఊరేగించారు. ఆలయం చుట్టూ విద్యుత్ అలంకరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు వీధి పడమట వీధి యాదవ కులస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గంగమ్మ గుడి నూతన ఈవోగా వెంకట్ రాయల్



**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** ఆరిమాని గంగమ్మ గుడి కి నూతన ఈవోగా వెంకట్ రాయల్ ని నియమించారు ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ఈవో వెంకట్ రాయల్ కు 18 గ్రామాల పాయకట్టు ప్రజలు స్వాగతం పలికారు ఈ సందర్భంగా పైనేని మురళి గుడి అభివృద్ధి శరవేగంగా జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని రానున్న సంక్రాంతి కంతా అమ్మవారిని గర్భగుడిలో ప్రతిష్టించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈవోని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం నాయుడు, పైనేని మురళి, రఘుపతి నాయుడు, సిద్దయ్య శెట్టి,హిమాచలపతి రెడ్డి, బాలాజీ, వెంకట్రామయ్య, జలంధర్ నాయుడు, దేవాలయ సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటా : డాక్టర్.ప్రీతి



**తవణంపల్లి, మేజర్‌న్యూస్:** "ప్రజలకు సేవ చేయడం నా ధ్యేయం ఎవరైనా ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడితే భయపడకుండా వెంటనే మా ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలి. మేము ఎప్పుడూ అందుబాటులో ఉంటాం" అని తవణంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రీతి అన్నారు. తవణంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి, డాక్టర్ ప్రీతి అహర్నిశలు పనిచేస్తూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ముందంజలో ఉన్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్ వంటి వ్యాధులు విస్తరిస్తున్నాయని, వీటిని నివారించేందుకు ప్రతి ఒక్కరు శుభ్రత పాటించాలి అని ఆమె సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, నర్సులు, ఆరోగ్య సిబ్బంది ప్రతీ రోజు క్రమశిక్షణతో పనిచేస్తున్నారని, వారందరికీ తన కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఆమె పేర్కొన్నారు. ఏ సమయంలోనైనా ఆపద వస్తే ప్రజలు వెంటనే ఆరోగ్య కేంద్రాన్ని ఆశ్రయించవచ్చని డాక్టర్ ప్రీతి హామీ ఇచ్చారు. డాక్టర్ ప్రీతి సేవల పట్ల స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# పట్టు రైతులకు అవగాహన



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** సెంట్రల్ సిల్క్ బోర్డు వారి మేరా రేషమ్ మేరా అభిమాన్ "నా పట్టు నా అభిమానం" కార్యక్రమంలో భాగంగా మండలంలోని బొమ్మరాజుపల్లి రైతు సేవా కేంద్రంలో పట్టు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సిల్క్ బోర్డు శాస్త్ర వేత్త భరత్ కుమార్ పట్టు పురుగుల పెంపకం పై రైతులకు సాంకేతిక సలహాలు, సూచనలు అందించారు. పట్టు పురుగులు రోగాల బారి నుండి కాపాడుకోవడానికి తీసుకోవలసిన పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో సిరికల్చర్ అసిస్టెంట్ డైరెక్టరు సరోజ, రైతులు పాల్గొన్నారు.

# కోగిలేరు యానాదులకు పట్టాలు పంపిణీ



**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** కోగిలేరు యానాదులకు ఇంటి స్థలాలకు సంబంధించిన ధృవీకరణ పత్రాలను తహసిల్దార్ హనుమంతు శుక్రవారం పంపిణీ చేశారు. మొత్తం 12గృహాలు వుండగా 6మంది లబ్ధిదారులకు నివాస ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశారు. అలాగే 19జనన ధృవీకరణ పత్రాలకు అర్హులుండగా 16మందికి ధృవీకరణ పత్రాలను మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో కోగిలేరు గ్రామపంచాయతీ సర్పంచ్ రమేష్ బాబు, డిప్యూటీ ఎంపీడీవో శారదాదేవి, వీఆర్వో శివకుమార్, నాయకులు మురహరిరెడ్డి, చెంగారెడ్డి, నాగేశ్వరరావు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూ తగా దాలో ఇద్దరి గాయాలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** భూ తగాదాలో ఇద్దరికీ గాయాలైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని మోదుగులపల్లి పంచాయతీ వెూదుగులపల్లి గ్రామానికి చెందిన వెంకటప్ప కుమారుడు రమణ(50) రమణ కుమారుడు ఉమేష్(27) గ్రామంలోని గ్రామ కంఠం కు సంబంధించిన నివాసయోగ్యమైన భూమిలేట్ వెంకటప్ప అయినా మా తాతకు చెందినది ఈ భూమిని ముని వెంకటప్ప అక్రమంగా ఆక్రమించుకోవడంతో వెంకటప్ప కుమార్తెలైన పార్వతమ్మ, పాపమ్మ , కృష్ణమ్మలు కోర్టుకు వెళ్లి ఉన్నారు. శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో రెవెన్యూ అధికారులకు అర్జీ ఇచ్చాము. కానీ నరసింహులు ,ప్రభాకర్, శ్రావణ్ కుమార్, ముని వెంకటప్ప, నాగమ్మ తమను దుర్భాషలాడుతూ దాడికి పాల్పడ్డారని గాయపడ్డ తమను కుటుంబ సభ్యులు ఏరియా ఆసుపత్రికి తరలించారని బాధితులు వాపోయారు

# పెన్షన్ల తొలగింపు అపోహ మాత్రమే



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** గత వైసిపి ప్రభుత్వంలో నకిలీ సర్టిఫికేట్లతో దివ్యాంగుల పెన్షన్లు పొందిన వారిపై విచారణ జరుగుతోంది తప్ప,పెన్షన్లు తొల గింపు అనేది అపోహ మాత్రమే అని తెలుగుదేశం పార్టీ,బిసి విభా గం రాష్ట్ర కార్యనిర్వాహక కార్య దర్శి డా.యం.ఉమేష్ రావు వివరించారు. ప్రభుత్వం అర్హులు పెన్షన్లు తొలగిస్తోందని గత కొన్ని రోజులుగా గగ్గోలు పెడుతున్న వైసీపీ పార్టీ నేతలు ఆరోపణలన్నీ పూర్తిగా అవాస్తవాలేనని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో నకిలీ సర్టిఫికేట్లతో దివ్యాంగుల పెన్షన్ పొందిన 80 వేల మందికి మాత్రమే నోటీసులు ఇచ్చి విచారిస్తున్నారని, తగిన సర్టిఫికేట్ చూపిస్తే తిరిగి పెన్షన్ పంపిణీ చేయబడుతుందని తెలిపారు. అర్హులకు మాత్రమే పెన్షన్ ఇవ్వాలనేది కూటమి ప్రభుత్వం ఉద్దేశం అని తెలిపారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 15 నెలల వ్యవధిలో ఒక్క పెన్షన్ కూడా తొలగించలేదని, ప్రస్తుతం 65 లక్షలు మందికి పెన్షన్లు అందిస్తోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు,తంగేళ్ళ పాలెం సింగిల్ విండో ఛైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,తిరుపతి పార్లమెంటు నాయకులు మణి,మురళీ నాయుడు,గాజుల భగత్,గంగనపల్లి రమేష్, సులేమాన్,డి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కేబుల్ ఆపరేటర్లకు విద్యుత్ అధికారుల హెచ్చరిక



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** విద్యుత్ స్తంభాలకు వేలాడుతున్న ప్రమాదకర కేబుల్ తీగలను కేబుల్ ఆపరేటర్లు తక్షణమే తొలగించాలని విద్యుత్ శాఖ ఈఈ ఎం.రెడ్డెప్ప రెడ్డి హెచ్చరించారు. చంద్రగిరి సబ్ డివిజన్ కార్యాలయంలో ఆయన అధికారులతో కేబుల్స్ పై సమీక్ష నిర్వహించారు. విద్యుత్ స్తంభాలకు వేలాడుతున్న కేబుల్స్ ప్రమాదకరంగా వున్నాయని ఫిర్యాదులు అందుతున్నట్లు తెలిపారు. ఇందుకు నిదర్శనం గతంలో చోటుచేసుకున్న ప్రమాదాలను గుర్తు చేశారు. కేబుల్ ఆపరేటర్లు స్పదించని పక్షంలో చర్యలకు వెనుకాడవద్దని తేల్చిచెప్పారు. అదేవిధంగా వినాయక చవితి ఉత్సవాలలో మండపాలకు విద్యుత్ కొరకు ఉత్సవ కమిటీలు తమ అనుమతి తప్పనిసరి తీసుకోవాలన్నారు. అనుమతి తీసుకున్న ఉత్సవ మండపాలకు డిపార్ట్ మెంట్ వారు నిర్దేశించిన చార్జీల మేర విద్యుత్ అందించాలని ఆదేశించారు. ఉత్సవ కమిటీలు గమనించి విద్యుత్ అధికారులకు సహకరించాలన్నారు. ప్రజలు ఎటువంటి ప్రమాదాలకు గురి కాకుండా ఉత్సవాలు జరుపుకునేందుకు తగిన జాగ్రత్తలు పాటించి విద్యుత్ ను అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఈ పి.శేషాద్రి రెడ్డి, ఏఈలు వై.నాగరాజు, పి.వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.

# తొలగించిన వికలాంగుల పింఛన్లు పునరద్ధరించండి



**ఏర్పేడు, మేజర్ న్యూస్:** మండలంలో యండి పుత్తూరు గ్రామంలో రద్దు కాబడిన విగలాంగులు పించిన్‌లను పునరుద్ధరించమని సర్పంచ్ మోహనప్రియ ఏర్పేడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సౌభాగ్యంకు పించిన్‌దారులతో కలిసి వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోహన ప్రియ మాట్లాడుతూ మా గ్రామ పంచాయతీలలో నలుగురికి వికలాంగులు పించిన్‌లు తొలగించారని దయవుంచి వాటిని పునఃపరిశీలించి పునరుద్ధరించాలని యం.పి.డి.ఓ సౌభాగ్యం వారికి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో పింఛనుదారులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల ఆరోగ్య హక్కులపై రాజీ లేదు.. ఈఎస్ఐ హాస్పిటల్స్ పూర్తయ్యే వరకు పోరాటం

### ఈఎస్ఐ డిస్పెన్సరీల ఏర్పాటులో రాష్ట్రం నిర్లక్ష్యం

### భూములు కేటాయించాలని డిమాండ్: ఎంపీ గురుమూర్తి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతిపార్లమెంట్ పరిధి, నెల్లూరు జిల్లాలో కార్మికులకు, ఉద్యోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించేందుకు కొత్త ఈఎస్ఐ ఆసుపత్రులు, డిస్పెన్సరీలు ఏర్పాటు వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ ఎంపీ మద్దిల గురుమూర్తి కేంద్ర ఈఎస్ఐ డైరెక్టర్ జనరల్‌కి లేఖ రాశారు. ఆ లేఖకు సంబంధించి ఈఎస్ఐ డైరెక్టర్‌జనరల్ సమాధానమిచ్చారు. శ్రీసిటీలో 100 పడకల కొత్త ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం కోసం భూమిసేకరణ ప్రతిపాదనను ఈఎస్ఐ కార్పొరేషన్ గత జూన్ నెలలో జరిగిన సమావేశంలో ఆమోదించిందని తెలియజేశారు. భూ సేకరణ పూర్తయిన తర్వాత వెంటనే ఆసుపత్రి నిర్మాణం ప్రారంభమవుతుందన్నారు. నెల్లూరు పట్టణంలో కూడా ఈఎస్ఐ సొంత భూమిలో 100 పడకల ఆసుపత్రి నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యామని, ఆసుపత్రి నిర్మాణం కోసం కాంట్రాక్టు ఇవ్వడం త్వరలోనే జరుగుతుందన్నారు. తిరుపతి ఈఎస్ఐ ఆసుపత్రి విస్తరణకు సంబంధించి ఈఎస్ఐ కార్పొరేషన్ నిర్దేశించిన షరతుల ప్రకారం గత మూడు సంవత్సరాల్లో బెడ్ ఆక్యుపెన్సీ 70 శాతానికి మించి ఉండాలని, కానీ గత మూడు సంవత్సరాలలో బెడ్ ఆక్యుపెన్సీ తక్కువ నమోదవడంతో ప్రస్తుతం ఆసుపత్రి విస్తరణకు అర్హత రాలేదన్నారు. అయితే భవిష్యత్తులో ఆక్యుపెన్సీ పెరిగితే విస్తరణ ప్రతిపాదనను మళ్లీ పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. కొత్తగా మంజూరైన ఈఎస్ఐ డిస్పెన్సరీల విషయానికి వస్తే, రాష్ట్ర ప్రభుత్వం తగిన భూములు ఇవ్వడంలో ఆలస్యం చేస్తోందని, అయినా కూడా తాత్కాలికంగా అద్దె భవనాల్లో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని డైరెక్టర్ జనరల్ స్పష్టం చేశారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ తిరుపతి, నెల్లూరు జిల్లాలలో అధిక సంఖ్యలో ఉన్న కార్మికులు, ఉద్యోగులకి తగిన వైద్య సదుపాయాలు కల్పించేందుకు ఈఎస్ఐ హాస్పిటల్స్ ఏర్పాటు చాలా ముఖ్యమన్నారు. గతంలో ఇదే అంశంపై పార్లమెంటులో పలుమార్లు ప్రస్తావించిన అంశాన్ని గుర్తు చేశారు. త్వరలోనే ఈఎస్ఐ ఆసుపత్రుల నిర్మాణం ప్రారంభమయ్యేలా కృషి చేస్తామన్నారు. ఈఎస్ఐ డిస్పెన్సరీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయించి కార్మికుల సంక్షేమం పట్ల తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు.

## బ్రహ్మోత్సవాల్లో భక్తులకు వసతి, ఇతర సౌకర్యాలపై ఈఓ సమీక్ష



**తిరుమల, మేజర్‌న్యూస్:** బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు వసతి, ఇతర సౌకర్యాలకు సంబంధించి ఇబ్బందులు తలెత్తకుండా తిరుమలలోని అన్ని గదులలో ఎలక్ట్రిక్ పనులు, మరుగుదొడ్లు, ఇతర రిపేర్లను సకాలంలో పూర్తి చేయాలని టీటీడీ ఈవో జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో శుక్రవారం ఉదయం అధికారులతో బ్రహ్మోత్సవాల్లో భక్తులవసతి, ఇతర సౌకర్యాలపై ఈఓ సమీక్షించారు. ఈఓ మాట్లాడుతూ తిరుమల లోని పలు విశ్రాంతి గృహాలు, కాటేజీల మరమ్మతు పనులను రిసెప్షన్ విభాగంతో సమన్వ యం చేసుకుని సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. యాత్రికుల వసతి సముదాయాల్లో కూడా సెంట్రలైజ్డ్ బుకింగ్ సిస్టమ్ అప్లికేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులు వేచి ఉండే సమయం ఎక్కువగా ఉన్నందున వేరొక ప్రాంతంలో కూడా అన్న ప్రసాద భవనం ఏర్పాటు చేసేందుకు పరిశీలించాలని ఆదేశించారు. రాష్ట్ర ఆహార భద్రతా అధికారులతో తిరుమలలో ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, హోటళ్లలో ఆహార నాణ్యతను పరిశీలించాలన్నారు. అదే విధంగా పంచాయతీ, రెవెన్యూ విభాగం ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటళ్లలో ఏర్పాటు చేసిన ధరల పట్టికను పరిశీలించాలన్నారు. తిరుమలలోని హోటళ్లలో భక్తులకు సాంప్రదాయ భోజనం అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. భక్తులు లడ్డూ ప్రసాదం తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తకుండా లడ్డూ ప్రసాద విక్రయ కేంద్రంలోని అన్ని కౌంటర్లు పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతానెలా నిర్వహించే ఫీడ్ బ్యాక్ సర్వే ద్వారా వచ్చే భక్తుల అభిప్రాయాలను, సలహాలు, సూచనలను తీసుకుని ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీఈ సత్య నారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కర్నూలు కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ ఇంటిలో.. మరో 8 చోట్ల

# ఏకకాలంలో ఏసీబీ సోదాలు

### పలు ఆస్తులకు సంబంధించిన దస్తావేజులు,బంగారు, వెండి నగలు, బ్యాంకు లాకర్లు సీజ్

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ బాలునాయక్ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నాడనే ఫిర్యాదుల మేరకు అవినీతి నిరోధక శాఖ అధికారులు కేశవాయన గుంటలోని ఆయన ఇంటితోపాటు కడప అన్నమయ్య జిల్లా కర్నూల్ లలోని 8 చోట్ల ఏకకాలంగా ఏసిపి అధికారులు సోదాలు చేశారు. ఈ సోదాలలో పలు స్థిరాస్తులకు చెందిన దస్తావేజులతోపాటు బంగారు వెండి నగదును స్వాధీనం చేసుకున్నారు. వివరాలలోకి వెళితే బాలు నాయక్ కర్నూలు కేంద్రంగా కార్మిక శాఖ జాయింట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన పరిధిలోకి రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలు వస్తాయి. గతంలో బాలు నాయక్ తిరుపతి లోని కార్మిక శాఖ కార్యాలయంలో సహాయ కమిషనర్‌గా కూడా విధులు నిర్వహించారు. ఆయన ఆదాయానికి మించిన ఆస్తులు కూడ





పెట్టారని, ఇటీవల అవినీతి నిరోధక శాఖ అధికారులకు పలు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఆయన తిరుపతిలోని కేశవాయనగుంట ఇంటిలో ఉన్న సమయంలోనే ఈ సోదాలు జరిగాయి. అవినీతి నిరోధక శాఖ అడిషనల్ ఎస్పి విమల కుమారి నేతృత్వంలో డీఎస్పీ జెస్సీ ప్రశాంతి, కడప అనంతపురం కర్నూలు జిల్లాలకు చెందిన ఏసిపి అధికారులు ఈ సోదాలలో పాల్గొన్నారు. తిరుపతిలోని బాలునాయక్ ఇంటితోపాటు మిగిలిన చోట్ల ఆయనకు చెందిన బంధువులు, స్వగ్రామంతో పాటు అన్నిచోట్ల ఏకకాలంలో ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. బాలు నాయకకు తిరుపతిలో ఒక నివాస గృహముతో పాటు మెడికల్ సర్జికల్ షాపును కూడా నిర్వహిస్తున్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లిలో ఇంటితో పాటు స్థిరాస్తులు, సంబేపల్లి సమీపంలో కోళ్ల ఫారం, కర్నూలు జిల్లాలో రెండు చోట్ల ఆస్తులకు సంబంధించిన పలు రికార్డులను బంగారు, వెండి నగలను స్వాధీనం చేసుకున్నారు. రాత్రి పొద్దు పోయేంతవరకు ఏఎస్పి విమల కుమారి నేతృత్వంలో అధికారులు సోదాలు చేస్తూనే ఉన్నారు. ప్రస్తుతం బాలు నాయక్ ఏసీబీ అధికారుల అదుపులో ఉన్నారు. పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తామని ఏసిబి ఏఎస్పి విమల కుమారి తెలిపారు.

## కాణిపాక బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ తో పాటు ఆలయ అర్చకులు పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని వారి స్వగృహంలో శుక్రవారం కలసి ఆహ్వానించారు. ఈనెల 27 నుంచి వచ్చేనెల 16 వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని వారు కోరారు. వేదాశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు టీడీపీ సీనియర్ నాయకులు మణినాయుడుతో పాటు పలమనేరు నాయకులు ఉన్నారు. అదేవిధంగా ప్రముఖ బోయకొండ ఆలయ ఈవో ఏకాంభరం సైతం మర్యాద పూర్వకంగా కలసి అమ్మవారి ప్రసాదాలను అందించారు.



## వరసిద్ధి వినాయక స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు కలెక్టర్‌ను ఆహ్వానం

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 16 వరకు నిర్వహించనున్న కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ను ఆలయ ఈఓ పెంచల కిషోర్ ఆహ్వాన పత్రిక అందించి సాదరంగా ఆహ్వానించారు. శుక్రవారం జిల్లా సచివాలయం లోని కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్‌ను కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయ ఈఓ కలిశారు. వేద పండితులు వేద ఆశీర్వచనం పలుకగా ఆలయ ఈఓ బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈఓ మాట్లాడుతూ ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 16 వరకు నిర్వహించనున్న కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు జిల్లా కలెక్టర్‌ను అధికారికంగా ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. స్వామి వారి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించుటకు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని చేపట్టిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్‌కు వివరణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. బ్రహ్మోత్సవాలకు తరలి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా స్వామి వారిని దర్శించుకునేలా అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.



## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

పూతలపట్టు నియోజకవర్గం :
1.బంగారుపాళ్యం, 2.పూతలపట్టు

కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.

పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## ఎన్ఎంయు ఆధ్వర్యంలో కార్మికుల ధర్నా

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని ఆర్టీసీ డిపో కార్యాలయం ఎదుట నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండవరోజు ధర్నా కార్యక్రమం చేపట్టారు. శుక్ర వారం ఉదయం డిపో ఎదుట నిర్వహించి ధర్నాలో ఎన్ఎంయు రీజనల్ వైస్ ప్రెసిడెంట్ వెంకయ్య మాట్లాడుతూ చిన్న పొరపాటుకి కండక్టర్ను సస్పెండ్ చేయడం తగదన్నారు.



1/2019 సర్క్యులర్ను వెంటనే అమలు చేయాలని, కండక్టర్‌ను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, కిలోమీటర్లు పెంచే విధానాన్ని మానుకోవాలని, అలాకాని పక్షంలో నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిపో ట్రెజరర్ గౌస్ భాయ్, జోనల్ నాయకులు అహమ్మద్, డిపో సెక్రటరీ శ్రీనివాసులు, గ్యారేజి సెక్రటరీ ప్రవీణ్, కృష్ణయ్య, కమలాకర్, ఎంవి రావు, వెంకటేశ్వర్లు, సంధాని, కృష్ణ, బాబు, రమేష్, సుధాకర్, శేఖర్, రవి, సీనారెడ్డి, మల్లి, దిలీప్, హరి, అంకయ్య పాల్గొన్నారు.

## సరస్వతీ శిశుమందిలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాఠశాల కార్యదర్శి డాక్టర్‌మయూరిశ్యామ్ యాదవ్ మహేశ్వరి దంపతులు, ఎస్ఎల్ఎన్ స్వామి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానఆచార్యులు రంగనాయకులు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, మహిళా మూర్తులు, ఉపాధ్యాయునులు కలిసి వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.



**రాజ రాజేశ్వరి ఆలయంలో...** పట్టణంలోని రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం సందర్భంగా 1008 కేజిల పసుపుతో అర్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ కోదండరామయ్యపెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యకు తాత్కాలిక పరిష్కారం

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడుమండలం చమర్తి కండ్రిగ గిరిజన కాలనీలోని గిరిజనుల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని కెవిపిఎస్ నాయకులు దేశాండి అరుణాచలం, సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్ డిమాండ్ చేశారు. గత సోమవారం ఆగస్టు 18 వ తేదీ చమర్తి కండ్రిగ గిరిజనులకు త్రాగు నీటి వసతి కల్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో గిరిజనులు ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి గ్రీవెన్స్ సెల్లో అర్జీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సిపిఎం నాయకులు చమర్ధి కండ్రిగ గిరిజన వాడకు చేరుకొని త్రాగు నీటి సమస్యపై అరా తీశారు. ఇదే సమయంలో చమర్తి కండ్రిగ గిరిజన వాడకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దేవిక చేరుకొని సిపిఎం నాయకులు, స్థానిక గిరిజనులతో మాట్లాడారు. ఇదివరకే లీకేజీలో ఉన్న నీటి పైపులను పునరుద్ధరించామన్నారు. ప్రస్తుతం అందుతున్న నీరు త్రాగడానికి పనికిరాదని త్రాగడానికి దూర ప్రాంతాల నుంచి బిందెలతో మోసుకు రావడం కష్టతరంగా ఉందని గిరిజనులు ఆవేదన వ్యక్తపరిచారు. ఆ మేరకు ఆర్ డబ్ల్యు ఎస్ఏఈ దేవిక ఈ సమస్యనుపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించబడేలా తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివచంద్ర, స్థానిక గిరిజనులు శీను, వెంకటేశులు, లక్ష్మయ్య, రాములమ్మ ,సిపిఎం నాయకులు మురళి మునస్వామి,భాస్కర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర సమాచార హక్కు చట్టము కమిషనర్, విజయవాడ డా.చావలి సునీల్ ఆదేశాల మేరకు కుప్పం పురపాలక సంఘం పరిధిలో సచివాలయ పౌర సమాచార అధికారులైన అడ్మిన్ సెక్రెటరీ వారి ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టము గురించి శుక్రవారం కుప్పం 2, 3, 4, 5 సచివాలయముల నందు ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించడమైనది. అందుపై డికేపల్లి-1, డికేపల్లి-2, అనిమిగానిపల్లి, చీలేపల్లి సచివాలయముల యందు జరిగిన అవగాహన సదస్సులకు ఆ సచివాలయము ప్రజలు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజలందరూ సమాచార హక్కు చట్టం గురించి పూర్తిగా తెలుసుకుని సదరు చట్టంను ఉపయోగించుకోవాలన్నారు.




## వైష్ణవి దేవి ఆలయంలో పంచామృత అభిషేకాలు

**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** చౌడేపల్లి మండలం పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి అభయాంజనేయ స్వామికి నాగభైరవ స్వామికి విశేషంగా పంచామృత అభిషేకాలు జరిగాయి. రంగు రంగు పూలతో అమ్మవారిని అలంకరించి ఆలయ అర్చకురాలు భక్తులకు దర్శనం కల్పించారు. మదనపల్లి ,పుంగనూరు ,చౌడేపల్లి చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈరోజు ఉభయదారులుగా పుదీపట్ల హై స్కూల్ హెచ్ఎం పద్మజ మేడం పతి మధుసూదన్, మదనపల్లికి చెందిన విజయ్ కుమార్ రెడ్డి ధర్మపత్ని రాజేశ్వరిగా వ్యవహరించారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



# వికలాంగులకు అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం

### ఎమ్మెల్యే చేతుల మీదుగా రూ.71.31 లక్షలు విలువజేసే 1078 పరికరాల పంపిణి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ప్రత్యేక ప్రతిభావంతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని బాలిక ఉన్నత పాఠశాలలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సుమారు 71.31 లక్షల విలువచేసే 1078 ( ట్రై సైకిల్లు, వినికిడి యంత్రాలు, వీల్ చైర్లు, వాకింగ్ స్టిక్స్ తదితర) పరికరాలను ఆయన చేతుల మీదుగా శుక్రవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ఏడాది డిసెంబర్‌లో ప్రత్యేక శిబిరాలను నిర్వహించి లబ్ధిదారులను గుర్తించడం జరిగిందన్నారు. అర్హులైన వారికి వారి శారీరిక వైఖల్యం బట్టి పరికరాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా లబ్ధిదారులు ఉన్నట్లయితే త్వరలో శిబిరాన్ని ఏర్పాటు చేసి అర్హులందరికీ పరికరాల అందిస్తామని పేర్కొన్నారు. ఇక ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను 100 శాతం పూర్తిచేసిందని, చెప్పని హామీలను సైతం నెరవేర్చి రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. అనంతరం దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో పలమనేరు ఆర్డీవో భవాని, దివ్యాంగుల సంక్షేమ సంఘం సహాయక సంచాలకులు వినోద్, మున్సిపల్ కమిషనర్ ఎన్,వి రమణారెడ్డి, నాయకులు కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడ్, నాగరాజు, ఖాజా, మదన్, కిరణ్, బిఆర్సి కుమార్, శ్రీధర్,జనసేన నాయకులు దిలీప్, నాగరాజులతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అక్రమకేసు నుంచి మిథున్ రెడ్డి కడిగిన ముత్యంల విడుదలవుతారు

### నిరసన కార్యక్రమంలో సత్యవేడు వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇంచార్జ్ నూకతోటి రాజేష్

**సత్యవేడు మేజర్‌న్యూస్:** లిక్కర్ స్కాంకు సంబంధించిన అక్రమ కేసులో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి కడిగిన ముత్యముల బయట వస్తారని తిరుపతి జిల్లా సత్యవేడు వైయస్ఆర్సీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ నూకతోట రాజేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్ పై త్వరగా విడుదల కావా లంటూ శుక్రవారం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మిథున్ రెడ్డికి సంఘీభావం తెలుపుతూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వైయస్ఆర్సీపీ నాయకులు బిరేంద్ర వర్మ,ఏపీఎం బాలాజీ రెడ్డి, నిరంజన్ రెడ్డి,బెల్ట్ రమేష్, దయాకర్ రెడ్డి,గవర్ల కృష్ణయ్య,మాధవి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూకతోటి రాజేష్ మాట్లాడుతూ లిక్కర్ స్కామ్లో సరైన సాక్షా దారాలు లేకుండా అక్రమ అరెస్టులు కొనసాగుతున్నట్టు ఆరోపించారు. అయితే లిక్కర్ స్కామును బూచిగా చూపి వైయస్ఆర్సీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించడం సబబు కాదన్నారు. అయితే ప్రభుత్వం దర్యాప్తు సంస్థల ద్వారా అక్రమ కేసులు పెట్టిన దీన్ని దీటుగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజల ఆశీస్సులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, రాయలసీమ రాజకీయ దురంధరుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, కుమారుడు మిథున్ రెడ్డికి పుష్కలంగా ఉన్నట్టు ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సింది పోయి ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనయించడం ప్రజాస్వామ్యానికి విఘాతమన్నారు. ఇటువంటి చర్యలను ఇకనైనా ప్రభుత్వం మానుకోవాలని ఆయన కోరారు. అంత మునుపు గాంధీ విగ్రహం వద్ద స్థానిక వైఎస్ఆర్సిపి నేతలు కలిసి నూకతోటి రాజేష్ మహాత్మా గాంధీ కి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అక్కడినుంచి ప్రదర్శనగా గాంధీ రోడ్డ గుండా గంగమిట్ట వద్దకు చేరుకొని మిథున్ రెడ్డి బెయిల్ పై త్వరగా బయటకు రావాలని అమ్మవారికి కొబ్బరి కాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో 108 కొబ్బరికాయలు కొట్టి గంగమ్మకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మస్తానమ్మ, ఏబీఎన్ మునిశేఖర్ రెడ్డి, పామంజి రాజేష్,శ్రీధర్ రెడ్డి,సెంథిల్ కుమార్,ఎంపీ రవి,సోము,చిన్న,లాల్బాబు యాదవ్ శ్యామ్, గురునాథం,ఎంపీటీసీ సరవన, కుమార్ సర్పంచులు శేఖర్,సుధాకర్ రాజు, కనకరాజ్, బాలకృష్ణ,ఆనందన్ తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ మహిళా అధ్యక్షురాలిగా నిషిదా రాజు

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి మహిళ అధ్యక్షురాలిగా నిషిధ రాజును ఎన్నుకోవడం జరిగింది. నిషిదా రాజు 2012లో పురందేశ్వరి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఆ తర్వాత చిత్తూరు జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా, అనంతరం జిల్లా మహిళా అధ్యక్షురాలిగా, రెండు పర్యాయాలు నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా, రెండు సార్లు కేరళ మహిళా మార్చ్ ఇన్చార్జ్‌గా సేవలందించారు. 2019 లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలో నగరి నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగా పోటీచేసారు. కర్ణాటక, తెలంగాణ, జమ్మూకాశ్మీర్ రాష్ట్రాల్లోనూ, అలాగే ఇటీవల జరిగిన ఢిల్లీ ఎన్నికల్లో కూడా సుమారు 45 రోజులు ఇన్‌ఛార్జ్‌గా పనిచేసి పార్టీ విజయానికి తోడ్పడ్డారు. ఇటీవలే ఆమెను నేషనల్ కౌన్సిల్ మెంబర్‌గా కూడా నియమించారు. గత 14 సంవత్సరాలుగా పార్టీకి చేసిన అనేక విశిష్ట సేవలను గుర్తించి, ఈరోజు రాష్ట్ర బీజేపీ మహిళా అధ్యక్షురాలిగా నియమించడం పట్ల మహిళా విభాగం ఆనందం వ్యక్తం చేసింది. నిషిదా రాజు కుటుంబం మొదటి నుంచీ ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటూ, ఆర్ఎస్ఎస్ కుటుంబంగా గుర్తింపు పొందింది. హిందూ ధర్మ పరిరక్షణకు, విస్తరణకు, వివిధ కార్యక్రమాల్లోనూ ఆమె విశేష కృషి చేశారు. నిషిదా రాజు మాట్లాడుతూ నాకు అప్పగించిన ఈ బాధ్యతను నూరుశాతం న్యాయంగా నిర్వర్తిస్తాను. రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి మహిళలను బలోపేతం చేసి, ప్రధానమంత్రి మోదీ చేస్తున్నసేవలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరుస్తానన్నారు. బలమైన భారతదేశ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకమని నమ్ముతున్నాను" అని తెలిపారు. అలాగే, తనను ఈ పదవికి నియమించిన రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తనను ప్రోత్సహించిన రాష్ట్ర, జాతీయ బీజేపీ నాయకులందరికీ మరియు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# రైతులకు రూ.2.94 కోట్లు మెగా చెక్కు పంపిణీ

## అంతకు ముందు సీసీ రోడ్లును ప్రారంభించిన ఎమ్మెల్యే

**బుచ్చినాయుడు కండ్రిగ మేజర్‌న్యూస్:** అన్నదాత సుఖీభవ పథకంతో రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శుక్రవారం వరదయ్యపాలెం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలానికి చెందిన 4284 మంది రైతులకు అన్నదాత సుఖీభవ తొలి విడత నగదు క్రింద రూ.2.94 కోట్లు మెగా చెక్కును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



చేతుల మీదుగా పంపిణీ చేశారు. మండలంలో ఇంకా ఎవరైనా అర్హులైన లబ్దిదారులు ఉంటే వారు అందుబాటులో ఉన్న రైతు సేవా కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.అన్న దాత సుఖీభవ పథకం అమలు ద్వారా కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వంగా మారిందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ నెల 15 నుండి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించి మహిళలు రాష్ట్రమంతా ఉచితంగా బస్సు ప్రయాణం చేసేందుకు శ్రీకారం చుట్టిందన్నారు.ఇప్పటికే సూపర్‌సిక్స్ హామీలలో ఉచిత గ్యాస్ సిలిండర్లు, పెన్షన్ పెంపు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే వివరించారు.అంతకు ముందు వరదయ్యపాలెంలోని ముస్లిమ్ పాలెం, లక్ష్మీపురం గ్రామాలకు ఎమ్మెల్యే చేరుకొని నూతనంగా నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ రోడ్డును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన చౌడేపల్లిలో మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ నందు బర్డే కేక్ కట్ చేసి అందరికీ పెంచి పెట్టారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రక్తం సేకరించి అందరికీ రక్తదాతగా పేరు గడిచిన చిరంజీవి మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి వీరాభిమాని భూదేవి హొటల్ యజమాని



మురళి, జనసేన మండల పార్టీ నాయకుడు చరణ్ రాయల్ ,నాయకులు జావిద్ కాలేషా హేమంత్ కుమార్, శ్రీకాంత్, నరేష్ ,శేఖర్, చరణ్ తేజ, చిరంజీవి పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

# గంగమ్మ ధర్మకర్తల మండలి సభ్యత్వానికి దరఖాస్తుల వెల్లువ

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** శిక్షిక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యత్వానికి జనసేన పార్టీ ఆధ్వర్యంలో వెల్లువలా దరఖాస్తులు చేసుకున్నారు. రాష్ట్ర హస్తకళాకారుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఆధ్వర్యంలో పుంగనూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి చిన్న



రాయల్ మరో 13 మంది ధర్మకర్తల మండలి సభ్యత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. తొలిత జనసేన పార్టీ పుంగనూరు నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు కలిసి వారందరూ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలోని ఈవో కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ ఏకాంతముకు దరఖాస్తులు చేసుకున్నారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు పసుపులేటి హరిప్రసాద్ కోలా సోమశేఖర్ చిన్న రాయల్ ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వ జనసేన పార్టీ ఆధ్వర్యంలో బోయకొండ గంగమ్మ ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు. అనంతరం బోయకొండపై జరగబోయే అభివృద్ధిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చరణ్ రాయల్ , పుంగనూరు చైర్మన్ పగడాల రమణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రుల అభిమాన కథానాయకుడు మాజీ కేంద్ర మంత్రివర్యులు పద్మభూషణ్ మెగాస్టార్ డాక్టర్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు పలమనేరు పట్టణంలోని సరస్వతి కేఫ్ ఎదురుగా ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద చిరంజీవి యువసేన అధ్యక్షులు జిల్లేడు అరుణ్ కుమార్, బాస్ అధ్యక్షులు రూపేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కటింగ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బాణాసంచా పేల్చి వేడుకలు నిర్వహించారు. అనంతరం మొన్న జరిగిన రబ్బీ పోటీలలో మన దేశానికి కాంస్య పతాకాన్ని తెచ్చిన పలమనేరు బలిజకుల ముద్దుబిడ్డ నర్ర అక్షయను బలిజ సంఘం తరపున ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో బాస్ గౌరవ అధ్యక్షులు సుధాకర్, అధ్యక్షులు రూపేష్ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, జిల్లేడు అరుణ్ కుమార్, కోశాధికారి చెంచురెడ్డి పిజేసీ బాబు,బాస్ సభ్యులు శ్రీధర్, కోటి, జనార్ధన్, హేమంత్, శ్యామ్, శంకరప్ప, మోహన, గోపి, జగదీష్, సుబ్రహ్మణ్యం, జగ్గా, సుబ్బు, సుదర్శన్ బాలాజీ,దిలీప్, హరీష్, వెంకటేశ్వర్లు మునిరాజులు తదితరులు పాల్గొని ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.



# బోగస్ పెన్షన్ల ఏరివేత పేరుతో వికలాంగుల పెన్షన్లను తొలగించరాదు

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం బోగస్ పెన్షన్ల ఏరివేత పేరుతో వికలాంగుల పెన్షన్లను తొలగించరాదని సిపిఎం పార్టీ ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్ వికలాంగుల తరపున ఎంపీడీవో కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ పెన్షన్ల మీద ఆధారపడి బతుకుతున్న వికలాంగులను రోడ్డున పడేయటం కూటమి ప్రభుత్వానికి ఎంతవరకు సబభని ప్రశ్నించారు. ఇంట్లో ఎలుక దూరిందని ఇంటినే కాల్చివేసినట్లుంది పెన్షన్ల పై కూటమి ప్రభుత్వ వ్యవహారశైలని ఎద్దేవా చేశారు. సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి కొందరు వికలాంగులకు పెన్షన్లు అందబోదని వికలాంగుల మరియు సీనియర్ సిటిజన్ శాఖ వారు జీవో నెంబర్ 36 ను జారీ చేసిన నేపథ్యంలో వికలాంగులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు.ఇదే ప్రభుత్వ అధికారులే గతంలో వికలాంగులను పరీక్షించి పెన్షన్లకు అర్హుదారులుగా ప్రకటించారు. కానీ ఈ ప్రభుత్వంలో మరి ఎలా వారు అనర్హులయ్యారో ప్రభుత్వమే సమాధానం ఇవ్వాలని నిలదీశారు. వికలాంగులు కోల్పోతున్న పెన్షన్లకు బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలని అన్నారు. ఎలాంటి మెడికల్ రీ వెరిఫికేషన్ చేపట్టకుండా,గడువు ఇవ్వకుండా సెప్టెంబర్ ఒకటవ తేదీ నుండి



పెన్షన్లు ఇవ్వబోమని ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిత్తశుద్ధితో అనర్హులుగా ప్రకటించిన వికలాంగులకు పరీక్షలు నిర్వహించి నిజమైన లబ్ధిదారులుగా నిర్ధారించే వరకు యధావిధిగా పెన్షన్ల పంపిణీని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శారీరక వికలాంగులు మురుగమ్మ చెంగాలమ్మ, రాములమ్మ , ఆది కేశవులు, మురగయ్యా, గోవిందయ్య, సిపిఎం పార్టీ కార్యకర్తలైన మునస్వామి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు

**కేవీబీపురం, మేజర్‌న్యూస్:** మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదినోత్స



వాన్ని పురస్కరించుకుని అభిమానులు మానవత్వానికి నిదర్శనంగా నిలిచారు. సినిమాల్లో హీరోగా కోట్లాది మంది హృదయాలను గెలుచుకున్న చిరంజీవి, వాస్తవ జీవితంలోనూ సమాజసేవకే పెద్దపీట వేసిన విషయం తెలిసిందే. ఆ దారిలో నడుస్తూ, ఆయన అభిమానులు నత్తం మాధవ్, కన్నయ్య ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ని సుమారు 50 మంది రోగులకు పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్ ప్యాకెట్లను అందజేశారు. రోగులకు ఆహార పదార్థాలు అందించడంతో పాటు వారిని ఆత్మీయంగా పలకరించారు. నత్తం మాధవ్ మాట్లాడుతూ చిరంజీవి చూపిన దారిలోనే మేము నడుస్తున్నాం. ఆయన ఎల్లప్పుడూ సమాజసేవను ప్రాధాన్యం ఇచ్చారు. ఆ ఆలోచనతోనే రోగులకు చిన్న సహాయం అందించడం మాకు ఆనందం కలిగించింది అని అన్నారు.అలాగే కన్నయ్య మాట్లాడుతూ మన చేతనైనంత వరకు సమాజానికి తిరిగి ఇవ్వడం మన బాధ్యత. రోగుల ముఖాల్లో చిరునవ్వు చూసినప్పుడు మనసుకు చాలా తృప్తి కలిగింది" అని కన్నయ్య పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమాన్ని చూసిన స్థానికులు అభిమానులను అభినందించారు. ఇదే నిజమైన అభిమానం. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మంచి మార్పు తీసుకువస్తాయి అని పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి రజిని, ఎంపిహెచ్ఓ రవిచంద్ర రాజు, ఫార్మసిస్ట్ సుబ్రమణ్యం, వైద్య సిబ్బంది సుమియా, మెగాస్టార్ అభిమానులు మురళి, వెంకటస్వామి ప్రతాప్, భూపతి,ఆకాష్, దాము,శీను పాల్గొన్నారు.

# టీటీడీకి రూ.50 లక్షలు విరాళం

**తిరుమల మేజర్‌న్యూస్:** ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్‌కు చెందిన ఎక్స్‌ప్రెస్ ఇన్ ఫ్రా ఎండీ కవిత సింఘానియా శుక్రవారం శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.50 లక్షలు విరాళం అందించారు.ఈ మేరకు దాత ప్రతినిధులు జాన్ మని, బొమ్మల మురళీలు తిరుమలలోని అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.



# తిరుమల బ్రహ్మోత్సవాల్లో ప్రయాణీకుల పట్ల సద్భావన కలిగి ఉండాలి

## జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుమల స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు జరగనున్న సందర్భంగా భక్తులు అనేక సుదూర ప్రాంతాల నుండి వచ్చే అవకాశం ఎక్కువ ఉంది కాబట్టి భక్తులకు ఎలాంటి ప్రయాణంలో అసౌకర్యం కలగకుండా అధిక చార్జీలు వసూలు చేయకుండా చార్జీల నియంత్రణకు రవాణా శాఖ అధికారులు పోలీస్ శాఖ వారితో తిరుమల తిరుపతి దేవస్థానం విజిలెన్స్ విభాగం వారితో స్థానిక జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. తిరుపతి ట్రాఫిక్ డిఎస్పీ రామకృష్ణాచారి మాట్లాడుతూ ప్రాథమికంగా యాత్రికులకి మీరే మార్గ నిర్దేశకులుగా ఉండాలని యాత్రికుల పట్ల సద్భావన కలిగి ఉండాలని తెలియజేశారు. తిరుమల ట్రాఫిక్ సిఐ హరి ప్రసాద్ మాట్లాడుతూ తిరుమలలో నిర్దేశించిన పార్కింగ్ స్థలాల్లో మాత్రమే వాహనాలు నిలపాలని లేదంటే వారిపై కఠినచర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలియజేశారు. తిరుపతి ట్రాఫిక్ సిఐ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ అధిక ట్రాఫిక్ రద్దీ కారణంగా ట్రాఫిక్ నియమ నిబంధనలు వన్ వే రహదారి నిబంధన అతిక్రమణ చేయకుండా వాహనదారులంతా క్రమశిక్షణతో మెలగాలని తెలియజేశారు. అలిపిరి రమేష్ మాట్లాడుతూ తిరుమల వెళ్లే అన్ని వాహనాలకి విధిగా ఫాస్ట్ ట్యాగ్ ఉండాలని ఆగస్టు 15 నుండి ఈ నిబంధనను తిరుమల తిరుపతి దేవస్థాన ఈవో అడిషనల్ ఈవో అమలు చేయమని నిర్దేశించడంతో వాహన దారులు అందరు కూడా గమనించి ఫాస్ట్ ట్రాక్ నిబంధనను తప్పనిసరిగా పాటించాలన్నారు. జిల్లారవాణాశాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమలకు వచ్చే భక్తుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని తెలియజేశారు.స్థానిక మోటార్ వాహనాలు తనిఖీ అధికారులు వనం వెంకట సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు సమావేశంలో పాల్గొన్న మోటార్‌క్యాబ్ మ్యాక్సీక్యాబ్ వాహన యాజమాన్య సంఘ ప్రతినిధులతో ధరల నియంత్రణ గురించి ప్రాథమిక ప్రాథమిక నివేదిక తయారు చేశారు.జాతీయ రహదారిలో టోల్ గేట్లు దేవస్థాన పార్కింగ్ రుసుములపై వాహన యాజమాన్యం నిర్దేశించిన వాహన చార్జీలకు అదనంగా రుసుము పెంచాలని అభ్యర్థించారు. ఈ సమావేశంలో తిరుపతి తిరుమలమోటర్ క్యాబ్ మ్యాక్సీ క్యాబ్ సంఘ ప్రతినిధులు, స్థానిక మోటర్ వాహనాలు తనిఖీ అధికారులు అతికా నాజ్, శ్రీకాళహస్తి మోటారు వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు, జిల్లా ఎన్ఫోర్స్మెంట్ వాహన తనిఖీ అధికారులు మోహన్ కుమార్, రమణ నాయక్, ఆంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు.